# వైఎస్సార్‌సీపీలోకి పులివెందుల టీడీపీ నేత సతీష్‌రెడ్డి

తాడేపల్లి: పులివెందుల టీడీపీ నేత సతీష్‌రెడ్డి వైఎస్సార్‌సీపీలోకి చేరారు. ఆయనకు కండువా కప్పి పార్టీలోకి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సతీష్‌రెడ్డి మాట్లాడుతూ, 27 సంవత్సరాలుగా తాను టీడీపీ కోసం పని చేశానని, తాను వైఎస్ ఫ్యామిలీని ఇబ్బంది పెట్టినా నన్ను సీఎం జగన్ ఆహ్వానించారని పేర్కొన్నారు."నాతో వైఎస్సార్‌సీపీ నేతలు టచ్‌లోకి వచ్చాక చంద్రబాబు రాయబారం పంపారు. ఇంతకాలం పట్టించుకోని చంద్రబాబు ఇప్పుడు తన స్వార్థం కోసం మళ్లీ రాయబారం చేశారు. చంద్రబాబు నాయకత్వం రోజురోజుకీ దిగజారిపోయింది. ఇప్పుడు టీడీపీలో లోకేష్ పెత్తనమే నడుస్తోంది. సీనియర్లకు గౌరవం లేదు. టీడీపీ ఒక వ్యాపార సంస్థగా మారింది. వైఎస్ ఫ్యామిలీని నేను ఇబ్బంది పెట్టినా జగన్ నా మీద ఎంతో ప్రేమ చూపించారు" అని సతీష్‌రెడ్డి చెప్పారు. ఈ ప్రేమ, ఆప్యాయతను ఎప్పటికీ మర్చిపోలేను.

RNI No : APTEL 2020/80757

www.sreeprasthanam.in

శ్రీ ప్రస్థానం

మన దేశం..మన హక్కు

తెలుగు దినపత్రిక

విలేఖరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాల వ్యాప్తంగా " శ్రీ ప్రస్థానం దినపత్రికలో " పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, సిసి ఇంచార్జులు, మండల స్థాయి పాత్రికేయులు కావలెను. సమాజంలో జరిగే ప్రతి విషయాన్ని ప్రజల ముంగిటకు తీసుకెళ్లాలనే ఆసక్తి, అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఉంటుంది.

పెరుమాళ్ళ వర ప్రసాద్

సంప్రదించవలసిన నంబర్లు

94916 28386 85220 22029

Land Line No : 08517 224194

కర్నూలు సంపుటి : 03 సంచిక : 330 శనివారం 02-03-2024 పేజీలు :04 వెల:రూ.2.00

## ఎరువులు , పురుగు మందులను అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు.

**దుకాణాల యజమానులతో మాట్లాడుతున్న వ్యవసాయ అధికారి శ్రీకృష్ణ.**



నంద్యాల/రుద్రవరం-శ్రీ ప్రస్థానం:-మండల పరిధిలోని ఆయా గ్రామాలలో మందుల దుకాణం యజమానులు ఎరువులు, పురుగు మందులను అధిక ధరలకు విక్రయిస్తే అలాంటి దుకాణాలపై కఠిన చర్యలు తప్పవని వ్యవసాయ అధికారి శ్రీకృష్ణ తెలిపారు. శుక్రవారంమండల పరిధిలోని ఎరువులు, పురుగు మందుల డీలర్లకు స్థానిక మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో వ్యవసాయ అధికారి శ్రీకృష్ణ మాట్లాడుతూ డీలర్లు అందరూ కచ్చితంగా స్టాక్ రిజిస్టర్లు, బిల్లు పుస్తకాలు, మెయింటైన్ చేయాలని తెలిపారు. ఎరువులు ఎమ్మార్పీ ధరలకే విక్రయించాలని సూచించారు. రైతులకు కచ్చితంగా బిల్లులు వేయాలని సూచించారు. నకిలీ పురుగు మందులు మరియు ఎరువులు అధిక ధరలకు అమ్మినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో వ్యవసాయ విస్తరణ అధికారి రాజు, వ్యవసాయ సిబ్బంది, రసాయనిక ఎరువుల మందుల దుకాణాల యజమానులు పాల్గొన్నారు.

## ఆర్థిక అక్షరాస్యతా పై అవగాహణ సదస్సు..

**దొర్నిపాడు శాఖ ఏపీజీబీ. బ్రాంచ్ మేనేజర్, సురేష్ కుమార్..**



దుర్నిపాడు మార్చి 1 శ్రీ ప్రస్థానం న్యూస్ మండలంలోని భాగ్యనగరం జడ్పీ హైస్కూల్ ప్రాంగణంలో ఆర్థిక అక్షరాస్యత పై శుక్రవారం నాడు అవగాహణ సదస్సును దొర్నిపాడు శాఖ ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్రాంచ్ మేనేజర్ సురేష్ కుమార్, అద్వర్యంలో అవగాహణ కార్యక్రమం నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో కళా జాత బృందం వారిచే బ్యాంకుల ద్వారా అందే పలు పతకాలు, సేవలను గూర్చి ఆట పాట ల రూపంలో అర్థం అయ్యేలా అవగాహణ కల్పించారు.. అనంతరం బ్రాంచ్ మేనేజర్ సురేష్ కుమార్,మాట్లాడుతూ బ్యాంకుల ద్వారా తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించి బ్రాంచ్ అభివృద్ధికి సహకరించాలన్నారు.. అంతేకాకుండా ప్రతి ఒక్కరూ నగదు రహిత లావాదేవీలపై రైతులు తమ ఖాతాల ద్వారా నగదు లావాదేవీలు జరిపేలా అవగాహణ పెంచుకోవాలన్నారు.. సైబర్ నేరగాళ్ల పై అప్రమత్తంగా ఉండాలని, అలాగే కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో అమలు చేస్తున్న సామాజిక భద్రతా పతకాలైన ప్రధాన మంత్రి జీవన జ్యోతి భీమా, ప్రధాన మంత్రి సురక్ష యోజన భీమా, ఎస్.బి.ఐ. జనరల్ ఇన్సూరెన్స్, ఏడాదికి వెయ్యి, అటల్ పెన్సన్ యోజన లో 16 నుంచి 40 ఏండ్ల వయసులోపు యువకులు, రైతులు బీమా చేసుకోవాలని సూచించడంతో పాటు బ్యాంక్ యెక్క ప్రాముఖ్యతను గూర్చి ఖాతా దారులకు వివరించారు..అనంతరం 10 వ తరగతి విద్యార్థులతో వందన సమర్పణ కార్యక్రమం చేయించారు. ఆ తరువాత పెన్నిలను పంపిణీ చేశారు.. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ జయ చంద్ర, ప్రదానోపాద్యాయురాలు ఆదిలక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు..

## సిక్స్ గ్యారెంటీ లతో ఇంటింటి ప్రచారం..

**ఆళ్లగడ్డ నియోజకవర్గం టిడిపి.యువ నాయకులు భూమా జగత్ విఖ్యాత రెడ్డి..**

దొర్నిపాడు, మార్చి:01, శ్రీ ప్రస్థానం న్యూస్:- తెలుగుదేశం పార్టీ జాతీయ నాయకులు మాజీ ముఖ్య మంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు, పొందుపరిచిన ఆరు గ్యారెంటీ లను గూర్చి గురువారం నాడు దొర్నిపాడు మండల కేంద్రంలో ఆళ్లగడ్డ నియోజక వర్గ టిడిపి యువ నాయకులు భూమా జగత్ విఖ్యాత రెడ్డి, మండల టి డి పి. యువ నాయకులు సిద్ది సత్యం తో పాటుగా కలిసి కరపత్రాల ద్వారా ఇంటింటి ప్రచారం చేస్తూ ఆళ్లగడ్డ నియోజకవర్గం టి డి పి - జనసేన, కూటమి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్నా భూమా అఖిల ప్రియ,కు ఓటు వేసి అత్యధిక మెజార్టీ తో గెలిపించాలని ప్రజలను కోరారు... ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ నాయకులూ కార్యకర్తలు భూమా అభిమానులు పాల్గొన్నారు..



# పరిశ్రమల ఏర్పాటు,యువతకు ఉపాధి అవకాశలు లక్ష్యం

**4 వందల గ్రామాల దత్తత**

**రాష్ట్రంలో 70శాతం ఎన్నిక పూర్తిమేము సిద్ధం సభలో ఎంపీ అభ్యర్థి సునీల్**



సామర్లకోట శ్రీ ప్రస్థానం ప్రతినిధి:రాష్ట్ర ముఖ్యమంత్రి వై ఎస్ జగన్ మోహనరెడ్డి సేవా ని ఆదర్శంగా తీసుకుని కాకినాడ పార్లమెంట్ నియోజక వర్గంలో రానున్న అయిదేళ్ల కాలంలో పారిశ్రామిక అభివృద్ధికి, యువత ఉపాధికి కాకినాడలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటు,పార్లమెంటు నియోజక వర్గంలో 4వందల గ్రామాల దత్తత ద్వారా రూ. 4 వందల కోట్లతో అభివృద్ధి అజెండాతో రానున్న ఎన్నికలకు ముందు కెలుతున్నట్టు కాకినాడ పార్లమెంట్ వైసీపీ అభ్యర్థి చలమలశెట్టి సునీల్ అన్నారు. పెద్దాపురం నియోజక వర్గ "మేము సిద్ధం - మా బూత్ సిద్ధం " సభను స్థానిక ప్రసన్నఆంజనేయ స్వామి ఆలయ సమీపంలోని గ్రౌండ్ లో శుక్రవారం రాత్రి భారీ ఏర్పాట్ల మధ్య నిర్వహించారు. ఎద్దాపురం వైసీపీ ఇంచార్జ్ దవులూరి దొరబాబు అధ్యక్షతన జరిగిన సభలో ముఖ్య అతిధిగా చలమలశెట్టి సునీల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్ ఇప్పటికే అందరికి ఇళ్ళు,ఇతర సంక్షేమాల ద్వారా 70శాతం యలక్షన్ పూర్తి చేశారన్నారు. మిగిలిన 30శాతం ఎన్నికకు పార్టీ కార్యకర్తలు సైనికుల్లా పనిచెయ్యాలన్నారు. దేశానికి స్వాతంత్రం వచ్చిన నాటినుంచి సాధ్యం కానీ విధంగా రాష్ట్రంలో నాలుగు ప్రధాన పోర్టులు తీసుకు వచ్చిన ఘనత ఒక్క జగన్ మెహన్ రెడ్డి కి మాత్రమే దక్కిందన్నారు. రెండేళ్ల కోవిడ్ పరిస్థితులు వెంటాడినా మిగిలిన మూడేళ్ల కాలంలో దేశంలో ఎక్కడా లేని విధంగా ఆంధ్ర ప్రదేశ్ లో ఎవరూ చెయ్యలేని అభివృద్ధి చేశారన్నారు. సమర్దుడైన సీఎం జగన్ ను మరోసారి ముఖ్యమంత్రి ని చేస్తే రాష్ట్రం మరింత అభివృద్ధి జరిగితుం దన్నారు. కాగా ప్రస్తుతం ఈ ఎన్నికల సమాయాత్త సభను చూస్తే ఎన్నికల విజయోత్సవ సభలా ఉ ందన్నారు. సభలో పెద్దాపురం ఇంచార్జి దొరబాబు మాట్లాడు తూ అవినీతికి తావు లేకుండా ప్రజలకు సేవలు అందించడమే లక్ష్యంగా కాకినాడ పార్లమెంట్ అభ్యర్థి సునీల్,పెద్దాపురం ఎమ్మెల్యే అభ్యర్థిగా తాను ఎన్నికలకు వెళుతున్నట్టు చెప్పారు. అవినీతి నాయకుడైన సిట్టింగ్ ఎమ్మెల్యే రాజప్పను అమలాపురం పంపించే సమయం ఇంకా సభలో నియోజక వర్గ పరిశీలకులు చీకట్ల కిషోర్,నాయకులు జక్కంపూడి గణేష్,రాష్ట్ర కార్మిక నాయకులు దవులూరి సుబ్బారావు,రాష్ట్ర అయ్యారక కార్పొరేషన్ చైర్ పర్సన్ అవాల రాజేశ్వరి లక్ష్మి నారాయణ, సామర్లకోట,పెద్దాపురం మున్సిపల్ చైర్ పర్సన్ లు గంగిరెడ్డి అరుణ కృష్ణమూర్తి,బొడ్డు తులసి మంగతయారు ,వైస్ చైర్మన్ లు ఊబా జాన్ మోసెస్,నెక్కంటి సాయి ప్రసాద్,ఎంపీపీ లు బొబ్బరాడ సత్తిబాబు,పెంకే వెంకట లక్ష్మి,లు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ విజయాలను వివరించారు. ఈ కార్యక్రమం లో పార్టీకి చెందిన గీతాన్ని వినిపిస్తూ నాయకులంతా ఉత్సాహంతో డాన్సులు వేస్తూ ప్రజలను ఉత్తేజ పరిచారు. ముఖ్య అతిధి సునీల్ ను ఇంచార్జ్ దొరబాబు ఆధ్వర్యంలో గజ మాలతో ఘనంగా సత్కారించి గౌరవించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మోరంపూడి రంగ, మేడిశెట్టి వీరభద్రం, బంగారు కృష్ణ,నియోజక వర్గ పరిధిలోని సర్పంచులు,ఎంపీటీసీ లు,కౌన్సిలర్ లు,పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





# ఆ వార్తల్లో ఏ మాత్రం నిజం లేదు...!

మార్చ్ 1 కుక్కునూరు ప్రస్థానం న్యూస్ ఏలూరు జిల్లాలోని కుక్కునూరు మండల కేంద్రంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు తూము వెంకటేశ్వరావు మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో తూము వెంకటేశ్వరావు మాట్లాడుతూ చీరవల్లి గ్రామంలో బిజెపి పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో 30 మంది చేరారని వార్తాపత్రికల్లో వచ్చిన వార్తలు అవాస్తవం అని, ఆ వార్తల్లో ఏ మాత్రం నిజం లేదని,చీరవల్లి గ్రామంలో బాణాల వీరాచారి అనే వ్యక్తికి కండువా కప్పి బీజేపీ పార్టీలోకి ఆహ్వానించిన మాట వాస్తవమని, అతనికి పార్టీలో ఎటువంటి పదవులు ఇవ్వలేదని, అతను పార్టీలో సామాన్య కర్త కార్యకర్తగానే ఉన్నాడు. ఫిబ్రవరి 27న ఏలూరులో జరిగిన బిజెపి బూతు కన్వీనర్ల సమావేశానికి తనతో 20 మందిని తీసుకొచ్చేందుకు ఒక్కొక్కరికి 500 రూపాయల చొప్పున కూలి అదే విధంగా వారికి బిర్యాని మరియు తాగేందుకు మద్యానికి డబ్బులు ఇవ్వాలని బిజెపి మండల కన్వీనర్ అయిన తూము వెంకటేశ్వరావును బాణాల వీరాచారి వాగ్వాదానికి దిగడంతో కూలీ డబ్బులు ఇచ్చి మీటింగ్కుల జనాన్ని తరలించడం, బిర్యానీలకు, మద్యానికి డబ్బులు ఇవ్వడం ఈ పార్టీ సిద్ధాంతం కాదని అటువంటి ఆలోచనలు ఉంటే పద్ధతులు మార్చుకోవాలని తెలపడంతో బాణాల వీరాచారి అనే వ్యక్తి గురువారం రోజున కుకునూరు మండలం కాంగ్రెస్ అధ్యక్షుడైన గజ్జి రాజుల ఆధ్వర్యంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్నాడు. సంవత్సరంలో నాలుగైదు పార్టీల్లో చేరిన ఘనత బాణాల వీరాచారికె దక్కుతుందన్నారు. వీరాచారి తో పాటు కాంగ్రెస్ కండువాలు కప్పుకున్న వాళ్లు ఎవరు అనేది తమకు తెలియదని వాళు తమ పార్టీకి చెందిన వారు కాదని,బిజెపి పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి 30 మంది చేరేయని వస్తున్న వార్తలను బిజెపి మండల అధ్యక్షుడు పూర్తిగా ఖండించారు. ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిలో విలేకరులు పనిచేయాలని, కొందరు వ్యక్తులకు లబ్ధి చేకూరేలా అసత్యాలను ప్రచారం చేయొద్దు అంటూ విలేకరులను బిజెపి మండల కన్వీనర్ తూము వెంకటేశ్వరావు కోరారు. ఈ కార్యక్రమంలో గిరిజన మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుంజా వెంకట నరసయ్య, ప్రధాన కార్యదర్శి మైసాక్షి రామాచారి, కోశాధికారి లక్ష్మణాచార్యులు, మండల ఉపాధ్యక్షులు దుద్దుకూరి కృష్ణార్జునరావు, ఉపాధ్యక్షులు వేముల శేషగిరి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# నేటి పొదుపు రేపటి భద్రత

**: ఎపిజిబి మేనేజర్ జాన్ వర్జిల్**

శ్రీ ప్రస్థానం - గడివేముల:- పొదుపు చేయడం ఒక గొప్ప అలవాటు అని ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ గడివేముల మేనేజర్ వర్జిల్ జాన్ తెలిపారు. మండల కేంద్రమైన గడివేములలో శుక్రవారం నాడు శ్రీ రాజరాజేశ్వరి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జాన్ వర్జిల్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పొదుపుని అలవాటు చేసుకోవాలని నేటి పొదుపు రేపటి భవిష్యత్తుకు బంగారు బాటవుతుందని తెలిపారు. ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకులో వివిధ రకాల అధిక వడ్డీ పొదుపు ఖాతాలు ఉన్నాయని ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ గడివేముల శాఖ ఫీల్డ్ ఆఫీసర్ సాగర్ మాట్లాడుతూ విద్యార్థులు బాల్యం నుండే పొదుపు అలవాటు చేసుకోవాలని బ్యాంక్ అకౌంట్ ఓపెన్ చేసి పొదుపు చేసుకుని భవిష్యత్తులో రాబోయే అవసరాలను ఉపయోగించుకోవాలని విద్యార్థులను కోరారు. మంచి క్రమశిక్షణతో భావిభారత పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. శ్రీ రాజ రాజేశ్వరీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామేశ్వర రావు, రాఘవేంద్ర రావు ఆర్థిక అక్షర అక్షరాస్యతను సంబంధించిన కొన్ని విషయాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది శ్రీనివాసులు, పాఠశాల ఉపాధ్యాయులు మరియు ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు. పాల్గొన్నారు.



# సమస్యాత్మక గ్రామాలలో అవగాహన కార్యక్రమం

**- ఆళ్లగడ్డ డియస్పి షరిపుద్దిన్ , సి ఐ జయ చంద్ర.**

శ్రీ ప్రస్థానం న్యూస్, కోవెలకుంట్ల మార్చి 1 :- కోవెలకుంట్ల సర్కిల్ పరిధిలోని వివిధ సమస్యాత్మక గ్రామాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. శుక్రవారం నాడు రేవనూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని కాలుగొట్ల గ్రామంలో ఆళ్లగడ్డ డియస్పి షరిపుద్దిన్ వారి సిబ్బంది పర్యటించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జరుగబోవు సార్వత్రిక ఎన్నికలు సజావుగా జరుగుటకు ప్రతి ఒక్కరూ సహకారం అందించాలని ఆయన గ్రామ ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది . ఎటువంటి ఆసంగిక కార్యకలాపాలకు పాల్పడకూడదని, చట్టానికి విరుద్ధంగా ప్రవర్తిస్తే ఎంతటి వరినైనా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. అలాగే గ్రామస్తులకు రోడ్డు ప్రమాదాల గురించి , సైబర్ మోసాల గురించి , మహిళలు మరియు బాలబాలికల పై జరిగే నేరాల గురంచి ప్రజలకు అవగాహన కలిగించడం అయినది. ఈ కార్యక్రమంలో కలుగొట్ల గ్రామ పెద్దలు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది. అదేవిదంగా సి ఐ జయ చంద్ర విరామం లేకుండా వారి సిబ్బందితో ప్రతి రోజు రేవనూరు, కోవెలకుంట్ల మరియు సంజామల మండలంలో ఉండే సమస్యత్మక గ్రామాల్లో సి ఐ జయ చంద్ర వారి సిబ్బందితో పర్యటించి అవగాహన కార్యక్రమం చెపట్టడం జరుగుతుంది. చిన్న చిన్న సమస్య లు ఉంటే సానుకూలంగా పరిష్కరించు కోవాలని, గొడవలతో జీవితాలను నాశనం చేసుకోవద్దని, ఎన్నికలు ప్రతిసారి వస్తూంటాయి పోటుంటాయి తర్వాత అందరూ కక్ష్యలు కర్పణ్యాలతో పగలు పెంచుకోకుండా సోదరభవంతో మెలగాలని ఆయన అన్నారు.



# సంపాదకీయం

శనివారం 02-03-2024

## దూసుకెళ్తున్న జీడీపీ

ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికంలో భారత జీడీపీ వృద్ధి ఊహించిన దానికంటే అత్యధికంగా దూసుకెళ్తోంది. గతేడాది ఇదే సమయంతో పోలిస్తే రెండు రెట్లు పెరగడం విశేషం. అక్టోబర్-డిసెంబర్ త్రైమాసికంలో జీడీపీ వృద్ధి 8.4 శాతానికి చేరుకుందని గురువారం జాతీయ గణాంకాల కార్యాలయం(ఎన్ఎస్ఓ) వెల్లడించింది. ఇది గతేడాది ఇదే త్రైమాసికంలో నమోదైన 4.3 శాతం కంటే చాలా ఎక్కువ. అంతేకాకుండా భారతీయ రిజర్వ్ బ్యాంక్(ఆర్బీఐ) అంచనా వేసిన 6.5 శాతం కంటే అధికం. ఇదే సమయంలో మొదటి, రెండో త్రైమాసికలకు సంబంధించిన గణాంకాలను కూడా ఎన్ఎస్ఓ సవరించింది. ఇంతకుముందు మొదటి త్రైమాసికంలో జీడీపీ వృద్ధి రేటు 7.8 శాతంగా ఉండగా 8.2 శాతానికి సవరించింది. అలాగే రెండో త్రైమాసికానికి వృద్ధి రేటును 7.6 శాతం నుంచి 8.1 శాతానికి పెంచింది2023-24 పూర్తి ఆర్థిక సంవత్సరానికి కూడా ఎన్ఎస్ఓ వృద్ధి అంచనాను 7 శాతం నుండి 7.6 శాతానికి సవరించింది. తయారీ రంగం నెమ్మదించడం, బలహీనమైన వినియోగం కారణంగా అక్టోబర్-డిసెంబర్ త్రైమాసికంలో వృద్ధి మందగిస్తుందని పలువురు ఆర్థికవేత్తలు రాయిటర్స్ పోల్‌లో భావించారు. అయితే, అందుకు భిన్నంగా వృద్ధి రేటు పుంజుకోవడం గమనార్హం. సమీక్షించిన కాలంలో తయారీ రంగం 11.6 శాతం, నిర్మాణ రంగం 10.7 శాతం, వ్యవసాయ రంగం 3.8 శాతం వృద్ధి చెందాయి. మైనింగ్ రంగ వృద్ధి 7.5 శాతం, విద్యుత్, ఇతర యుటిలిటీల వృద్ధి 9 శాతంతో జీడీపీ పెరుగుదలకు దోహదపడ్డాయి. ప్రధాన రంగాల్లో వృద్ధి పెరగడమే జీడీపీ పుంజుకునేందుకు ప్రధాన కారణమని ప్రభుత్వం తెలిపింది. మరోవైపు, భారత ఎనిమిది కీలక రంగాల వృద్ధి రేటు వార్షిక ప్రాతిపదికన జనవరి నెలకు సంబంధించి 15 నెలల కనిష్టంతో 3.6 శాతంగా నమోదైందని వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ గురువారం వెల్లడించింది. అంతకుముందు డిసెంబర్‌లో ఇది 4.9 శాతం పెరిగింది. ప్రధానంగా బొగ్గు, ఉక్కు, సిమెంట్, సహజ వాయువు, విద్యుత్, ముడి చమురు రంగాల్లో ఉత్పత్తి సానుకూలంగా నమోదైంది. వృద్ధి రేటు వేగంగా పెరగడానికి కారణం స్పష్టంగా బేస్ ప్రభావం. అటువంటి పరిస్థితిలో, దీనిలో స్పష్టత కోసం మనం త్రైమాసిక ప్రాతిపదికన ఉఆఖ ని చూడవలసి ఉంటుందని నిపుణులు అంటున్నారు. ఇది త్రైమాసిక ప్రాతిపదికన మెరుగుపడటం మంచి విషయం అని వారు చెబుతున్నారు. ఈ ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో మొత్తం ఉఎం రూ. 30.1 లక్షల కోట్లుగా ఉంది. గత ఆర్థిక సంవత్సరం కంటే ఇది 18.8% పెరుగుదల. కానీ రెండు ఆర్థిక సంవత్సరాల కంటే 22.4% తక్కువ. ఉఎం ఆర్థిక వ్యవస్థ యొక్క మొత్తం ఉత్పత్తి .. ఆదాయాన్ని చూపుతుంది. ఇన్‌పుట్ ఖర్చు?ముడి పదార్థాల ధరను పరిగణనలోకి తీసుకున్న తర్వాత ఇచ్చిన వ్యవధిలో ఎన్ని రూపాయల విలువైన వస్తువులు.. సేవలు ఉత్పత్తి జరిగిందో ఇది తెలియజేస్తుంది. వృద్ధి గణాంకాలు అద్భుతంగా కనిపిస్తున్నప్పటికీ అవి కొంతమంది ఆర్థిక నిపుణులను నిరాశపరిచాయి. కొటక్ మహీంద్రా బ్యాంక్ సీనియర్ ఎకనామిస్ట్ ఉపాసన భరద్వాజ్ తన అంచనా 21.7%కంటే తక్కువగా ఉందని చెప్పారు. అయితే, ఆబా బ్యాంక్, సింగపూర్ ఆధారిత ఆర్థికవేత్త రాధికారావు వంటి నిపుణులు సంతృప్తి వ్యక్తం చేశారు. తన అంచనా ప్రకారం వృద్ధి రేటు ఉందని ఆయన అన్నారు. కోటక్ బ్యాంక్ భరద్వాజ్ జూలై నుండి ఆర్థిక కార్యకలాపాలు మెరుగుపడటం ప్రారంభించాయని, ఇప్పుడు అది వేగం పుంజుకుందని చెప్పారు. టీకాలు వేసుకుంటే ఆర్థిక కార్యకలాపాలు మరింత వేగవంతం కాగలవని ఆయన అభిప్రాయపడ్డారు. కేంద్ర ప్రభుత్వం ఈ ఏడాది రాష్ట్రాలు లోటు తీర్చేందుకు రూ 1.5 లక్షల కోట్లు ఋణం ఉంటుంది అని చెప్పింది. అంటే ఆదాయ సేకరణ వ్యయం కంటే తక్కువగా ఉండవచ్చు, కాబట్టి ఒక నెలలో లక్ష రూపాయల కంటే ఎక్కువ సేకరణ జరిగిందని చెబితే, అది మంచి విషయం. అప్పుడు నిరుత్సాహపడాల్సిన అవసరం లేదు. అటువంటి పరిస్థితిలో, అత్యుత్తమ డేటా ఆర్థిక రంగం నుండి వస్తుంది. ఇది మరింత విశ్వసనీయమైనది. కంపెనీలు ఎక్కువ ఉత్పత్తి చేస్తున్నాయో లేదో బ్యాంక్ రుణాలు సూచిస్తాయి. అయితే, వర్కింగ్ క్యాపిటల్ కోసం తీసుకున్న బ్యాంక్ రుణాలు వార్షిక వృద్ధిని చూపలేవు. డెట్ మార్కెట్ సంభావ్య పెట్టుబడుల గురించి చెబుతుంది. కానీ, ప్రస్తుతానికి ఈ ఫ్రంట్‌లో కూడా ఏమీ మంచిది కాదు. జీడీపీ అంచనాల్ని మించి నమోదవగా.. ప్రధాని నరేంద్ర మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. దేశ సామర్థ్యానికి జీడీపీ గణాంకాలు నిదర్శనం అని ట్విట్టర్ (ఛీ) వేదికగా పోస్ట్ చేశారు. 'తాజాగా జీడీపీ గణాంకాలు భారత ఆర్థిక వ్యవస్థ బలం, సామర్థ్యా?న్ని ప్రతిబింబిస్తున్నాయి. వేగవంతమైన వృద్ధికి, 140 కోట్ల మంది భారతీయులు అత్యుత్తమ జీవనం గడిపేందుకు, వికసిత భారత్‌ను సృష్టించేందుకు ప్రభుత్వం తన చర్యల్ని కొనసాగిస్తుంది.' అని అన్నారు మోదీ.

# సమరానికి సై...

విజయవాడ, మార్చి 1 ఏపీలో అసెంబ్లీ ఎన్నికలకు సమయం సమీపిస్తోంది. మరో పది పదిహేను రోజుల్లో ఎన్నికల షెడ్యూల్ విడుదలయ్యే అవకాశం ఉంది. ఇక వచ్చే 45 రోజుల్లోనే ఎన్నికలు జరిగే పరిస్థితులు కనిపిస్తున్నాయి. దీంతో ఎన్నికల సమరానికి అధికార, ప్రతిపక్షాలు సిద్ధంగా ఉన్నాయి. అధికార వైసీపీ ఇప్పటికే చాలా నియోజకవర్గాల్లో మార్పులు చేసి.. 45 రోజుల యాక్షన్ ప్లాన్ ప్రకటించింది. వచ్చే 45 రోజుల్లో కనీసం నాలుగైదు సార్లు ఓటర్లను కలవాలని ప్లాన్ చేస్తోంది వైసీపీ. ఇదేసమయంలో ప్రతిపక్ష పార్టీ ఇంకా అభ్యర్థుల ప్రకటనపై నాన్చుతోంది. ప్రస్తుతానికి 99 నియోజకవర్గాలకు ఉమ్మడిగా అభ్యర్థులను ప్రకటించాయి టీడీపీ-జనసేన. ఐతే ఈ 99లో చాలా చోట్ల అసంతృప్తులు చల్లారడం లేదు. ఇక జనసేనలోనూ సీట్ల లొల్లి పెరుగుతుండటంతో కూటమి రాజకీయం గందరగోళంగా కనిపిస్తోంది. ఏడు విడతల్లో దాదాపు 69 నియోజకర్గాలకు కొత్త సమన్వయకర్తలను నియమించింది వైసీపీ.. దాదాపు 33 మంది సిట్టింగ్‌లకు సీట్లు నిరాకరించింది. గెలుపు గుర్రాలకే టికెట్లు అని ప్రకటించిన సీఎం జగన్.. ఎమ్మెల్యేలు, ఎంపీలు పార్టీని వీడుతామని బెదిరించినా, వెనక్కి తగ్గలేదు. సర్వే ఫలితాల ప్రకారం ప్రజా వ్యతిరేకత ఎదుర్కొంటున్న వారిని పక్కన పెట్టారు. పార్టీలో సుదీర్ఘ కసరత్తు చేసి పార్టీకి మరమ్మతు చేయాల్సిన చోట.. మార్పులతో కొత్త పుంతలు తొక్కించారు. ఇక తాజాగా జరిగిన మేము సిద్ధం.. మా పోలింగ్ బూత్ సిద్ధం సభలో మార్పుల ప్రక్రియ పూర్తయిందని ప్రకటించారు సీఎం జగన్.. అంటే దాదాపు 100 నియోజకవర్గాల్లో ప్రస్తుత ఎమ్మెల్యేలు, పార్టీ ఇన్‌చార్జులకే మళ్లీ టికెట్ దక్కే అవకాశం ఉంది. జగన్ ప్రకటనతో ఇక వైసీపీలో మార్పులు లేనట్లేనని భావిస్తున్నారు. దాదాపు ఇన్‌చార్జులు అందరికీ టికెట్లు ఇస్తామని, ఒకటి రెండు చోట్ల మాత్రమే మార్పులు ఉంటాయని సీఎం చెప్పడంతో వైసీపీ ఎమ్మెల్యేల్లో హుషారు పెరిగింది. ఏడు విడతల్లో మార్పులు చేయడం.. 33 మందిని పక్కన పెట్టి, మరికొందరిని నియోజకవర్గాలు మార్చడంతో సిట్టింగ్ ఎమ్మెల్యేల్లో ఇన్నాళు అలజడి కనిపించింది. తమకు టికెట్లు దక్కుతాయా? లేదా? అన్న టెన్షన్ ఎక్కువగా ఉండేది. సీఎం జగన్ భరోసాతో మిగిలిన ఎమ్మెల్యేలు తమ సీటు సేఫ్ అనుకుంటూ హ్యాపీగా ఫీల్ అవుతున్నారు. అంతేకాకుండా వచ్చే 45 రోజులు ఏం చేయాలో? ఎలాంటి వ్యూహాలు అనుసరించాలో? అన్నదానిపై ఎమ్మెల్యేలు, ఇన్‌చార్జులకు కర్తవ్యబోధ చేశారు సీఎం జగన్.. ఎన్నికల యుద్ధానికి సకల అస్త్రాలు సిద్ధం చేసుకుని ప్రజాక్షేత్రంలో తిరగాలని సూచించారు. ఇలా వైసీపీ సమరోత్సాహంతో ప్రజల్లో దూసుకుపోయే ప్రయత్నం చేస్తుండగా, ప్రతిపక్ష టీడీపీ-జనసేన కూటమి మాత్రం ఇంకా ఎలా ముందుకు వెళ్లాలో తేల్చుకోలేకపోతోంది. ఎన్నికల సన్నాహాల్లో భాగంగా తొలి జాబితాలోనే ఉమ్మడిగా 99 మంది ఎమ్మెల్యేలను ప్రటించింది టీడీపీ-జనసేన కూటమి. ఈ నెల 23న ఫస్ట్ లిస్ట్ రిలీజ్ చేశారు. ఐతే చాలా చోట్ల కొత్తవారికి అవకాశం ఇవ్వడం, జనసేన ఆశించిన సీట్లలో టీడీపీ అభ్యర్థులను ప్రకటించడంతో అసమ్మతి భగ్గమంది. అంతేకాకుండా.. తొలి లిస్టులో సీనియర్లను పక్కన పెట్టడం కూడా అసంతృప్తికి దారితీస్తోంది. ప్రస్తుతానికి టికెట్ దక్కని నేతలు గుంభనంగా వ్యవహరిస్తున్నారు. నాలుగు రోజులుగా టీడీపీ అధినేత చంద్రబాబు ఒకవైపు, జనసేనాని మరోవైపు అసమ్మతులను బుజ్జగిస్తున్నారు. ఇదే సమయంలో కొత్తగా టికెట్లు దక్కించుకున్న వారు నియోజకవర్గాల్లో తిరగలేని పరిస్థితులు కనిపిస్తున్నాయి. చంద్రబాబు చాయిస్‌తో టికెట్ కైవసం చేసుకున్న పి.గన్నవరం అభ్యర్థి మహాసేన రాజేశ్‌కు వ్యతిరేకంగా ఆ నియోజకవర్గంలో రెండు పార్టీల కార్యకర్తలు తిరుగుబాటు చేస్తుండటం హీట్ పుట్టిస్తోంది. అదే విధంగా గజపతినగరం, కల్యాణదుర్గం, కాకినాడ రూరల్ నియోజకవర్గాల్లో పరిస్థితులు సర్దుకోలేదు. మొత్తంగా తొలి జాబితా టీడీపీ-జనసేన కూటమికి తలనొప్పిగా మారడంతో రెండో జాబితాపై అత్యంత జాగ్రత్తగా వ్యవహరిస్తోంది. ఇంకోవైపు కూటమి నుంచి టీడీపీ రా కదలిరా సభలు నిర్వహిస్తోంది. జనసేనాని పవన్ వారాహియాత్ర పత్తా లేకుండా పోయింది. ఇప్పుడు ఉమ్మడిగా తాడేపల్లిగూడెంలో ఏర్పాటు చేసిన జెండా సభ తర్వాతైనా పరిస్థితుల్లో ఏమైనా మార్పు వస్తుందా? అన్నది ఆసక్తికరంగా మారింది. కూటమి పార్టీలు సభలకే పరిమితమవగా, అధికార పార్టీ జనం బాట పట్టడం ద్వారా ప్రతిపక్షంపై పైచేయి సాధించినట్లు కనిపిస్తోంది. ఏదిఏమైనా వచ్చే పది పదిహేను రోజులే రెండు ప్రధాన పార్టీలకు కీలకంగా చెబుతున్నారు. అసమ్మతులను, అసంతృప్తులను సర్దుబాటు చేయలేకపోతే టీడీపీ-జనసేన కూటమికి నష్టమని అభిప్రాయపడుతున్నారు పరిశీలకులు. ఇదే సమయంలో పార్టీలో అన్ని రకాలుగా సర్దుబాటు చేసుకుని వైసీపీ దూకుడుగా వ్యవహరిస్తుండటం ఆ పార్టీకి కొంత అడ్వాంటేజ్ అయ్యే అవకాశాలు ఉన్నాయంటున్నారు. మొత్తానికి వచ్చే కొద్దిరోజుల్లో జరిగే పరిణామాలే ఏపీ రాజకీయాలను శాసిస్తాయంటున్నారు.

# గరం గరంగా గోదావరి రాజకీయం

కాకినాడ, మార్చి 1 గోదావరి తీరంలో రాజకీయం గరం గరంగా మారుతోంది. పొత్తు రాజకీయంపై అసంతృప్తి ఉవ్వెత్తున ఎగిసిపడుతోంది. తమ పార్టీకి కేటాయించిన సీట్లపై జనసైనికులు సంతృప్తి చెందడం లేదు. తాము పోటీ చేస్తామంటే.. తాము పోటీ చేస్తామని నానా యాగీ చేస్తున్నారు. ఆమరణ నిరాహారదీక్షలు, పాదయాత్రలు, ధర్నాలు, ఆందోళనలతో జనసేనానిపై ఒత్తిడి పెంచుతున్నారు. గోదావరి తీరంలో ఎందుకీ అల్లకల్లోలం..? సీట్ల ప్రకటనపై జనసైనికులకు ఉన్న అభ్యంతరాలేంటి?టీడీపీ-జనసేన పొత్తు ఎలాంటి ఫలితం ఇస్తుందనే ఉత్కంఠ పెరిగిపోతోంది. రెండు పార్టీలూ ఉమ్మడిగా తొలి జాబితా విడుదల నాటి నుంచి చాలా నియోజకవర్గాల్లో అసంతృప్తి స్వరాలు వినిపించాయి. ముఖ్యంగా జనసేన బలంగా ఉన్నట్లు చెబుతున్న గోదావరి జిల్లాల్లో ఈ పరిస్థితి మరీ తీవ్రంగా ఉంది. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో సీట్ల సర్దుబాటును ఏమాత్రం జీర్ణించుకోలేకపోతున్నారు జనసైనికులు. మూడు రోజులుగా అసంతృప్తి స్వరాలు వినిపిస్తున్నా.. అధిష్టానం నుంచి బుజ్జగింపులు, భరోసా వంటివేవీ కనిపించకపోవడంతో మరింత రగిలిపోతున్నారుఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో మొత్తం 19 స్థానాలు ఉన్నాయి. రాష్ట్రంలోనే అత్యధిక అసెంబ్లీ స్థానాలు ఉన్న ఏకైక జిల్లా ఇదే.. ఈ జిల్లాలో మొత్తం 11 మంది అభ్యర్థులను ప్రకటించాయి టీడీపీ-జనసేన. ఇందులో టీడీపీ అభ్యర్థులు 9మంది కాగా, జనసేన అభ్యర్థులు ఇద్దరు. ఐతే ఈ జిల్లాలో 9 సీట్ల నుంచి పోటీకి జనసేన నేతలు ప్రణాళిక వేసుకున్నారు. కనీసం ఆరు నియోజకవర్గాల్లోనైనా సర్దుకుపోవాలని భావించారు. కానీ, ప్రస్తుతం ప్రకటించిన రెండుతోపాటు గతంలో గెలిచిన రాజోలులో జనసేన పోటీ చేయనుంది. ఇక మిగిలిన ఏడు స్థానాల్లో జనసేనకు ఎన్ని ఇస్తారో క్లారిటీ లేకపోవడంతో ఎమ్మెల్యే ఆశావహులు ఆందోళన చెందుతున్నారు. జిల్లాలో జగ్గంపేట, పెద్దాపురం, మండపేట, కొత్తపేట, ముమ్మిడివరం సీట్లను టీడీపీ తీసుకోవడంపై జనసేన నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఐదు సీట్లలో కచ్చితంగా పోటీ చేయాలనే ఉద్దేశంతో చాలా కాలంగా అక్కడ పని చేసుకుంటున్నారు జనసేన నేతలు. ఐతే ముందస్తు సమాచారం ఏదీ లేకుండా, ఏకంగా టికెట్లు ప్రకటనతో కంగుతిన్న జనసేన నేతలు.. తమ భవిష్యత్ ఏంటని అధిష్టానాన్ని నిలదీస్తున్నారు. ఈ సీట్లలో కొన్ని అయినా తిరిగి తీసుకోవాలని అధినేత పవన్‌కు అల్టిమేటం జారీ చేస్తున్నారుప్రధానంగా జనసేన కచ్చితంగా పోటీ చేస్తామనుకున్న సీట్లను టీడీపీకి తీసుకోవడంతోనే ఎక్కువగా అసంతృప్తి కనిపిస్తోంది. జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు కందుల దుర్గేశ్‌కు సైతం ఇదే అనుభవం ఎదురవడంతో.. మిగిలిన చోట అసంతృప్తిని అడ్డుకోలేకపోతున్నారు. రాజమండ్రి రూరల్ నియోజకవర్గం నుంచి పోటీ చేయాలనే ఉద్దేశంతో దుర్గేశ్ చాలా కాలంగా పనిచేస్తున్నారు. పొత్తు ఖరారయ్యాక.. జనసేన పోటీ చేసే మొదటి సీటు రాజమండ్రి రూరల్ అనే ప్రచారం కూడా జరిగింది. దీంతో దుర్గేశ్ కూడా పోటీకి అన్ని ఏర్పాట్లు చేసుకున్నారు. ఈ దశలో ఆయన్ను నిడదవోలు వెళ్లాల్సిందిగా పార్టీ కోరుతోంది. ఈ పరిణామంతో షాక్ తిన్న దుర్గేశ్ అభిమానులు కడియం నుంచి రాజమండ్రికి పాదయాత్ర చేస్తూ అధిష్టానంపై ఒత్తిడి తెస్తున్నారు. రాజమండ్రి రూరల్‌కి ఎవరినీ అభ్యర్థిగా ప్రకటించకపోవడం వల్ల జనసేన తీసుకోవాలని కోరుతున్నారు. ఇక జనసేనకు కేటాయిస్తామంటున్న నిడదవోలులో టీడీపీ నేతలు సహాయ నిరాకరణ ప్రకటనలు చేస్తున్నారు. కాకినాడ రూరల్‌లో కూడా ఇలాంటి లొల్లే కనిపిస్తోంది.

ఇక జగ్గంపేట, కొత్తపేట, పెద్దాపురం నియోజకవర్గాల్లోనూ అసంతృప్తి నేతలు ధిక్కార స్వరాలు వినిపిస్తున్నారు. జగ్గంపేట జనసేన ఇన్‌చార్జి పాటంశెట్టి సూర్యచంద్ర రెండు రోజులుగా నిరాహారదీక్ష చేస్తున్నారు. జగ్గంపేటను టీడీపీకి కేటాయించడాన్ని జీర్ణించుకోలేని సూర్యచంద్ర అచ్యుతాపురంలో అమ్మవారి గుడిలోకి వెళ్లి ఆమరణ దీక్షకు పూనుకోవడం హీట్ పుట్టిస్తోంది. మరోవైపు పి.గన్నవరం నియోజకవర్గంలోనూ గందరగోళం నెలకొనడం కూటమిపై ప్రభావం చూపుతోంది. రాజోలు నియోజకవర్గాన్ని జనసేనకు కేటాయించడంతో పి.గన్నవరం టికెట్ ఆశించిన మాజీమంత్రి గొల్లపల్లి సూర్యారావు టీడీపీకి రాజీనామా చేశారు. పి.గన్నవరం టికెట్‌ను తనకు కాదని మహాసేన రాజేశ్‌కు కేటాయించడంతో సూర్యారావు వైసీపీలో చేరిపోయారు. ఇక్కడ రెండు పార్టీల కార్యకర్తలు కూడా మహాసేన రాజేశ్ అభ్యర్థిత్వాన్ని వ్యతిరేకిస్తున్నాయని చెబుతున్నారు. అంబాజీపేటలో జరిగిన సమావేశంలో కార్యకర్తలు, పరసర్పం దాడులు చేసుకోవడమే కాకుండా, అమలాపురం పార్లమెంట్ ఇన్‌చార్జి హరీశ్ మాదుర్ వాహనాన్ని ధ్వంసం చేశారు. ఇలా కీలకమైన తూర్పుగోదావరి జిల్లాలో కూటమి రాజకీయం గరంగరంగా మారడంతో పొత్తు రాజకీయం సాఫీగా కొనసాగుతుందా? అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి. రెండు పార్టీల అగ్రనేతలు సమన్వయంతో పనిచేస్తున్నా, క్షేత్రస్థాయిలో ఇరువైపులా నర్దిచెప్పే పరిస్థితి కనిపించకపోవడంతోనే అలకలు, అసంతృప్తులు ఎక్కువగా కనిపిస్తున్నాయంటున్నారు పరిశీలకులు. ఈ పరిస్థితుల్లో ఓటు బదిలీ సక్రమంగా జరుగుతుందా? లేదా? అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

# పిల్లి పోరు... పిల్లి పోరు... ఇంతియాజేనా

కర్నూలు, మార్చి 1 సీనియర్ ఐఏఎస్ అధికారి ఏ.ఎండి ఇంతియాజ్ అహ్మద్ వైసీపీలో చేరారు. గురువారం ముఖ్యమంత్రి క్యాంప్ కార్యాలయంలో సీఎం జగన్ సమక్షంలో పార్టీ కండువా కప్పుకున్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌సీపీ రీజనల్ కోఆర్డినేటర్ రామసుబ్బారెడ్డి, కర్నూలు ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్, కర్నూలు మేయర్ బి.వై.రామయ్య, మాజీ ఎమ్మెల్యే ఎస్.వి మోహన్ రెడ్డి పాల్గొన్నారు. తాజాగానే ఇంతియాజ్ అహ్మద్ స్వచ్ఛంద పదవీ విరమణకు దరఖాస్తు చేసుకున్నారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి లేఖ అందజేశారు. ఆయన మైనారిటీ వ్యవహారాల ప్రత్యేక కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తిస్తు?న్నారు. వీఆర్ఎస్ ఇచ్చిన వెంటనే? ఇవాళ సీఎం జగన్ సమక్షంలో వైసీపీలో చేరారు. అయితే వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కర్నూలు అభ్యర్థిగా ఇంతియాజ్ బరిలోకి దిగనున్నారని తెలుస్తోంది. ఇంతియాజ్ వీఆర్ఎస్ కు రాష్ట్ర ప్రభుత్వం కూడా ఆమోదం తెలిపింది. ఇంతియాజ్ అహ్మద్ ది సొంత జిల్లా కర్నూలు. ఆయన గతంలో ఉమ్మడి కృష్ణా జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. ఇంతియాజ్ పదవీ కాలం ఇంకా నాలుగేళ్లు ఉంది. అయితే రాజకీయాల్లోకి రావాలనే ఉద్దేశంతో ఇంతియాజ్ వీఆర్ఎస్ కు దరఖాస్తు చేశారని తెలిసింది.

ఆయన కర్నూలు ఎమ్మెల్యే స్థానానికి వైసీపీ నుంచి పోటీ చేస్తారని ప్రచారం జరుగుతోంది. ఇంతియాజ్ మైనారిటీకి చెందిన వ్యక్తి కావడం వైసీపీకి లాభిస్తుందని అధిష్టానం అంచనా వేస్తుంది. నిజాయితీ గల అధికారిగా పేరున్న ఇంతియాజ్..తన కుటుంబం నిర్వహించే ట్రస్ట్ ద్వారా ప్రజా సేవలో చురుకుగా ఉంటున్నారు. తన బావ డాక్టర్ కె.ఎం.ఇస్మాయిల్ కర్నూలు నగరంలో రూ.2 వైద్యుడిగా పేరుపొందారు. డాక్టర్ ఇస్మాయిల్ హుస్సేన్ కోవిడ్ -19 సమయంలో మరణించారు. అతను తన సేవలను పేదలకు విస్తరించడానికి కరోనా మహమ్మారిని ధైర్యంగా ఎదుర్కొన్నారు. తెలంగాణ, రాయలసీమ ప్రాంతాలకు చెందిన పేదలు డాక్టర్ ఇస్మాయిల్ హుస్సేన్ దగ్గర చికిత్స పొందేందుకు కర్నూలుకు వచ్చేవారు. కర్నూలు వైసీపీలో రెండు గ్రూపుల మధ్య హోరాహోరీ పోరు సాగుతున్న నేపథ్యంలో వైసీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కర్నూలు అసెంబ్లీకి ఇంతియాజ్ ను సిద్ధం చేశారు. గత కొన్నేళ్లుగా సిట్టింగ్ ఎమ్మెల్యే హాఫీజ్‌ఖాన్, స్థానికంగా ఉన్న ఎస్వీ మోహన్ రెడ్డి టికెట్ల కోసం ఒకరిపై ఒకరు ఎత్తులు వేస్తు?న్నారు. ఇంతియాజ్ ఎంట్రీతో ఈ గొడవకు తెరపడుతుందని వైసీపీ వర్గాలు భావిస్తున్నాయి. ఇంతియాజ్ చేరికతో కర్నూలు రాజకీయం ఆసక్తికరంగా మారటం ఖాయంగా ఉంది. ఎస్వీ మోహన్ రెడ్డి, ప్రస్తుత ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్ మధ్య టికెట్ ఫైట్ నడుస్తుండగా?. ఇంతియాజ్ ఎంట్రీతో ఎలాంటి పరిణామాలు చోటు చేసుకుంటాయన్న చర్చ నడుస్తోంది. ఇప్పటికే అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల విషయంలో తెగ మార్పులు చేస్తున్న వైసీపీ అధినాయకత్వం?. కర్నూలు సీటు విషయంలో ఎవరివైపు నిలుస్తుందనేది చూడాలి?!

# షర్మిల సాధించేది ఏమిటీ



విజయవాడ, మార్చి 1,వైఎస్ షర్మిలకు తన తండ్రి రాజశేఖర్ రెడ్డి నుంచి పట్టుదల వచ్చిందేమో కాని.. పట్టువిడుపులు మాత్రం అలవర్చుకోలేదు. అందుకే రాజకీయంగా ఆమె తప్పటడుగులు వేస్తున్నారు. ఏదో రగడ చేయడం మీడియాలో హైలెట్ కావడం తప్పించి షర్మిలకు పొలిటికల్‌గా ఎలాంటి ప్రయోజనం ఇంతవరకూ లేదన్నది వాస్తవం. అసలు షర్మిల కు రాజకీయ వ్యూహాలు ఏవైనా ఉన్నాయా? అంటి ప్చ్... అని అనడం తప్ప మరేమీ అనలేని పరిస్థితి. వైఎస్ రాజశేఖర్ రెడ్డి కుమార్తెగా తనను ప్రజలు ఆదరిస్తారన్న భ్రమలో ఆమె గడుపుతున్నారు. ఆ భ్రమతోనే రాంగ్ స్టెప్‌లు వేస్తూ ఎప్పుడూ రోడ్డుపైనే ఉండాల్సిన స్థితిని చేతులారా తెచ్చుకుంటుందని రాజశేఖర్ రెడ్డి అభిమానులే వ్యాఖ్యానిస్తున్నారు. అసలు తెలంగాణలో పార్టీ పెట్టాల్సిన పరిస్థి?తి ఎందుకు వచ్చింది. సాధ్యాసాధ్యాలను ఆలోచించారా? వేల కిలోమీటర్లు పాదయాత్ర చేస్తే ప్రజలు పట్టం కడతారా? అది ఒకప్పుడు.. ఇప్పుడు అందరూ పాదయాత్రలు చేస్తుండటంతో దానికి విలువ లేకుండా పోయింది. కేసీఆర్ ఏం పాదయాత్ర చేశారని రెండుసార్లు ముఖ్యమంత్రి అయ్యారు? తెలంగాణ ప్రజలు తనను దగ్గరకు తీసుకోరని తెలిసి పార్టీని పెట్టిని చేతులు కాల్చుకున్నారు. చేతులే కాదు కాళ్లు కూడా బొబ్బలెక్కేలా పాదయాత్ర చేస్తూ పెడబొబ్బలు పెట్టారు. కేసీఆర్ ను, అప్పటి మంత్రులను వ్యక్తిగతంగా దూషణలకు దిగారు. ఫైర్ బ్రాండ్ అనే పేరు తెచ్చుకోవాలన్న తపన షర్మిలలో ఎక్కువగా కనపడుతుంది. తెలంగాణలో పార్టీని మడతపెట్టి కాంగ్రెస్ లో చేరిపోయారు. అదేదో ముందే కాంగ్రెస్‌లో చేరి ఉంటే కాస్త గౌరవంగా ఉండేదన్న కామెంట్స్ వినపడుతున్నాయి. ముఖ్యమంత్రి కాకపోయినా ముఖ్యమైన పదవి అయినా లభించేది. ఆ పనిచేయలేదు. ఇక తాను తెలంగాణలో పెట్టిన పార్టీని కాంగ్రెస్ లో విలీనం చేసి ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలయ్యారు. ఇక ఇప్పుడు కూడా ఆమె ఊరికే ఉండటం లేదు. బలమైన ప్రతిపక్ష తెలుగుదేశానికి మించి కలరింగ్ ఇచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు. రోడ్ల మీద అరుస్తూ.. అరెస్టయితే ప్రజలు ఓట్లు వేస్తారని అదే భ్రమలో షర్మిల ఉన్నట్లే కనపడుతుంది. ఏపీలో కూడా ఆమె చేసే రాజకీయం చూసి తన సొంత సోదరుడుపైనే విమర్శలు చేస్తుండటంతో ప్రధాన సామాజికవర్గం ఆమెకు దూరమయింది. . ఇంతకీ ఆమె ఏం సాధించాలని అనుకుంటుందని ఎవరైనా అడిగితే.. తెలంగాణలో కేసీఆర్ తన వల్లనే ఓడిపోయారని, ఇక్కడ తన అన్న జగన్ ను ఓడించడమే తన లక్ష్యమని చెబుతున్నారు. అంతే తప్ప ఇక్కడ ముఖ్యమంత్రి అవుతానని ధీమాగా ఆమె చెప్పలేకపోతున్నారు. అంటే ఇక్కడ కాంగ్రెస్ జీరో ఓటు బ్యాంకు ఉందని తెలుసు. కానీ అన్నతో అమీతుమీ తేల్చుకునేందుకు మాత్రమే షర్మిల ప్రయత్నిస్తున్నట్లుంది. కాంగ్రెస్ పార్టీ ఏపీలో కోలుకోవడం అంటే ఇప్పట్లో జరిగే పని కాదు. ఒకవేళ జగన్ ఓడినా కాంగ్రెస్ అధికారంలోకి రాదు. టీడీపీ, జనసేన కూటమి పవర్ లోకి వస్తుంది. మరి షర్మిల ఏం సాధించినట్లు అన్నను ఓడించానన్న తృప్తితో హైదరాబాద్ వెళ్లిపోతారా? లేక పార్టీని తాను బలోపేతం చేయలేకపోయానని చెప్పి ఇంటికే పరిమితమవుతారా? లేదంటే .. చంద్రబాబు సీఎం అయితే సంబరపడతారా? అంటూ సోషల్ మీడియాలో ఎదురవుతున్న ప్రశ్నలకు ఆమె వద్ద సమాధానం మాత్రం లేదు.

# ఒంగోలుకు ఒక న్యాయం... నెల్లూరుకు మరో న్యాయమా...

ఒంగోలు, మార్చి 1, వైసీపీ అధినేత జగన్ ఎందుకో మాగుంట కుటుంబంపై కినుక వహించినట్లు కనపడుతుంది. మాగుంట కుటుంబానికి టిక్కెట్ నిరాకరించడంతో ఆ ఫ్యామిలీ అభిమానులు నిరాశలో పడ్డారు. మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసులురెడ్డి ఎంత ప్రయత్నించినా మాగుంట కుటుంబానికి ఒంగోలు ఎంపీ టిక్కెట్ ఇవ్వడానికి మాత్రం జగన్ ససేమిరా అంటున్నారు. మాగుంట కుటుంబంలో టిక్కెట్ ఇవ్వకపోవడానికి ఢిల్లీ లిక్కర్ స్కామ్ అని చెబుతున్నారు. అందువల్లనే జగన్ ఆ కుటుంబాన్ని దూరంగా ఉంచారంటున్నారు. ఆ కుటుంబానికి ప్రత్యేకంగా ఓటు బ్యాంకు ఉన్నప్పటికీ, ఆర్థికంగా బలమైన, సామాజికవర్గ పరంగా కూడా మంచి పట్టున్న నేత అయినా ఆయనను కావాలని పక్కన పెట్టారన్న విమర్శలున్నాయి. కేవలం వైవీ సుబ్బారెడ్డి వల్లనే మాగుంట కుటుంబాన్ని పక్కన పెట్టారన్న ఆరోపణలు కూడా లేకపోలేదు. తన కుమారుడికి ఒంగోలు టిక్కెట్ ఇవ్వకపోతే, మాగుంట కుటుంబానికి కూడా ఇవ్వవద్దంటూ వైవీ సుబ్బారెడ్డి మెలిక పెట్టారని, జగన్ వైవీ మాటను కాదనలేకపోయారన్న వాదన కూడా వైసీపీలో వినిపిస్తుంది. పైకి మాత్రం ఆయన ఢిల్లీ లిక్కర్ స్కామ్ లో ఆయనతో పాటు కుమారుడు మాగుంట రాఘవరెడ్డి పేరు కూడా ఉండటంతో ఇవ్వలేదని పార్టీ నేతలు చెబుతున్నారు. మాగుంట రాఘవరెడ్డికి మార్కాపురం, గిద్దలూరు అసెంబ్లీ టిక్కెట్ అయినా ఇవ్వాలని కోరినా జగన్ తిరస్కరించినట్లు పార్టీ వర్గాల నుంచి తెలుస్తోంది మరి అదే సమయంలో ఢిల్లీ లిక్కర్ స్కామ్ లో నిందితుడిగా ఉండి, తర్వాత అప్రూవర్ గా మారిన శరత్ చంద్రారెడ్డిని నెల్లూరు పార్లమెంటు ఇన్‌ఛార్జిగా నియమించనున్నారని వార్తలు వస్తున్నాయి. అదే జరిగితే మాగుంట కుటుంబానికి, శరత్ చంద్రారెడ్డి కుటుంబానికి మధ్య తేడా ఏంటన్న ప్రశ్న ఒంగోలు వైసీపీ నేతల నుంచి వినిపిస్తుంది. మాగుంట కుటుంబం కొన్ని దశాబ్దాలుగా ఒంగోలు పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోని అనేక నియోజకవర్గాల్లో తాగునీరు ట్యాంకర్ల ద్వారా సరఫరా చేయడం మాత్రమే కాకుండా విద్యాసంస్థలను కూడా నిర్వహిస్తుంది. అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రజలకు దగ్గరగా ఉన్న మాగుంటను కాదని నెల్లూరుకు శరత్ చంద్రారెడ్డిని ఎందుకు తీసుకొచ్చారని కొందరు నిలదీస్తున్నారు. పక్కపక్క జిల్లాలు కావడంతో... అయితే అదే సమయంలో ఒంగోలు పార్లమెంటు ఇన్ ఛార్జిగా చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని నియమించినా ఆయన మాగుంటకు సరిపోయే నేత కాదన్న కామెంట్స్ కూడా వినపడుతున్నాయి. విజయసాయిరెడ్డి బంధువు కాబట్టే ఆయనకు సీటు ఇచ్చారా? దూరం కావడంతో ఆర్థికంగా బలవంతుడు కావడంతోనే శరత్ చంద్రారెడ్డి పేరు బయటకు వచ్చింది. ఒంగోలు, నెల్లూరు పక్క పక్క జిల్లాలు కావడంతో అక్కడ ఒక న్యాయం.. ఇక్కడ ఒక న్యాయం ఎందుకు అంటూ సోషల్ మీడియాలో ప్రశ్నిస్తున్నారు. ఒంగోలుకు ఢిల్లీ లిక్కర్ స్కామ్ లో పనికి రాని మాగుంట కుటుంబం.. నెల్లూరుకు అదే కేసులో అప్రూవర్ గా మారిన శరత్ చంద్రారెడ్డిని నియమిస్తే జగన్ పరువు పెన్నాలో కలసిపోయినట్లేనన్న కామెంట్స్ వినపడుతున్నాయి

## ఆరుకు చేరిన ఎంపీ రాజీనామాల లెక్క

విజయవాడ, మార్చి 1, ఏపీలో అధికార వైసీపీకి మరో ఎదురుదెబ్బ తగిలింది. ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి వైసీపీకి రాజీనామా చేశారు. మాగుంట రాజీనామాతో ఇప్పటి వరకూ వైసీపీని వీడిన ఎంపీల సంఖ్య ఆరుకు చేరింది.: ఏపీలో ఎన్నికల సమీపిస్తున్న తరుణంలో వైసీపీకి గట్టి షాక్ లు తగులుతున్నాయి. టికెట్లు రాని నేతలు ఆ పార్టీని వీడుతున్నారు. ఇప్పటికే ఐదుగురు ఎంపీలు ఆ పార్టీని విడగా...తాజాగా ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి వైసీపీకి రాజీనామా చేశారు. ఇప్పటి వరకూ ఐదుగురు లోక్ సభ, ఒక రాజ్యసభ ఎంపీ వైసీపీని విడారు. మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలశౌరి, కర్నూలు ఎంపీ సంజీవ్‌కుమార్, నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, నర్సాపురం ఎంపీ రఘురామకృష్ణరాజుతో పాటు నెల్లూరుకు చెందిన రాజ్యసభ ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి వైసీపీని విడారు. గత కొంతకాలంగా వైసీపీ విధానాలపై అసంతృప్తితో ఉన్న ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి బుధవారం ఆ పార్టీకి రాజీనామా చేశారు. ఒంగోలులో మీడియాతో మాట్లాడిన మాగుంట శ్రీనివాసులరెడ్డి....ఎంతో బాధతో పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు వెల్లడించారు. తమ ఆత్మగౌరవం దెబ్బతిన్నదని అన్నారు. త్వరలో రాజకీయ భవితవ్యంపై నిర్ణయం ఉ ంటుందన్నారు. అన్నీ విషయాలు త్వరలో వెల్లడిస్తామని తెలిపారు. మాగుంట కుటుంబం 34 ఏళ్లుగా ఒంగోలులో రాజకీయాలు చేస్తోందని అన్నారు. మా కుటుంబాన్ని ప్రకాశం జిల్లా ప్రజలు అక్కున చేర్చుకున్నారని వెల్లడించారు. ప్రకాశం జిల్లాలో మాగుంట అంటే ఒక బ్రాండ్ అని, 33 ఏళ్లుగా రాజకీయాల్లో ఉంటూ 11 సార్లు చట్టసభలకు పోటీ చేశానన్నారు. మాగుంట కుటుంబానికి ఎప్పుడూ అహం లేదన్నారు. కొన్ని అనివార్య పరిస్థితుల్లో వైసీపీని వీడుతున్నామన్నారు. అయితే ఒంగోలు ఎంపీ బరిలో తన కుమారుడు మాగుంట రాఘవరెడ్డినినిలపాలని నిర్ణయించామని మాగుంట శ్రీనివాసులు రెడ్డి ప్రకటించారువచ్చే ఎన్నికల్లో తన కుమారుడు మాగుంట రాఘవరెడ్డి ఒంగోలు నుంచి పోటీ చేస్తారని శ్రీనివాసులురెడ్డి ప్రకటించారు. ఆత్మగౌరవ సమస్య వల్లే వైసీపీని వీడుతున్నామన్నారు. వైసీపీకి రాజీనామా చేసిన మాగుంట శ్రీనివాసులురెడ్డి త్వరలో టీడీపీలోచేరుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఆయన కుమారుడు రాఘవరెడ్డికి టీడీపీ నుంచి ఒంగోలు ఎంపీగా పోటీ చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. దీనిపై త్వరలో స్పష్టం వచ్చే అవకాశం ఉంది. రాఘవరెడ్డి ఎంపీ టికెట్ పై టీడీపీ అధిష్టానం నుంచి హామీ లభించిన తర్వాతే వైసీపీకి రాజీనామా చేసినట్లు తెలుస్తోంది. వచ్చే ఎన్నికల్లో ఒంగోలు ఎంపీ సీటును మాగుంట శ్రీనివాసులు రెడ్డికి కేటాయించేందుకు వైసీపీ అధిష్టానం నిరాకరించింది. ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాస్ రెడ్డి మాగుంటకు సీటు ఇప్పించేందుకు తీవ్రస్థాయిలో ప్రయత్నించారు. కానీ ఫలితం లేకపోవడంతో... ఇన్నాళ్లు వేచిచూచిన మాగుంట శ్రీనివాసులు రెడ్డి తాజాగా వైసీపీకి రాజీనామా చేశారు. ఆయన ఒకటి రెండు రోజుల్లో టీడీపీలో చేరే అవకాశం ఉందని తెలుస్తోంది.

## కాంగ్రెస్ టిక్కెట్ల కోసం క్యూ...



బెజవాడ, మార్చి 1, ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికల సమయం దగ్గర పడటంతో అన్ని రాజకీయ పార్టీలు అభ్యర్థుల ఎంపికపై దృష్టి పెట్టాయి. వైసీపీ అధినేత జగన్ ఎనిమిది జాబితాలు విడుదల చేయగా.. టీడీపీ, జనసేన కూటమి ఒక్క జాబితాలోనే 99 మంది అభ్యర్థులను ఖరారు చేశారు. ఈ సారి గేమ్ ఛేంజర్ గా ఉంటామని గట్టి నమ్మకంతో ఉన్న కాంగ్రెస్ పార్టీ కూడా అభ్యర్థుల కసరత్తును ప్రారంభించింది. ఏపీ పీసీసీ చీఫ్ షర్మిల అభ్యర్థుల ఎంపిక ప్రక్రియను ప్రారంభించారు. గతంలోనే అభ్యర్థిత్వం కావాలనుకునేవారి దగ్గర నుంచి దరఖాస్తులు తీసుకున్నారు. అలా ఆసక్తి చూపిన వారితో షర్మిల ముఖాముఖి మాట్లాడుతున్నారు. బలమైన అభ్యర్థులను ఖరారు చేస్తున్నారు. కాంగ్రెస్‌లో ప్రజాబలం ఉన్న నేతలు చాలా మంది ఇతర పార్టీల్లో చేరిపోయారు. దీంతో ప్రముఖ నేతలు ఎవరూ నియోజకవర్గాల్లో లేరు. కానీ కాంగ్రెస్ పార్టీనే అంటి పెట్టుకుని ఉన్న అనేక మంది ద్వితీయ శ్రేణి నేతలు.. షర్మిల నేతృత్వంలో ఎన్నికల్లో పోటీ చేసి సత్తా చాటాలని అనుకుంటు న్నారు. అందుకే గతంలో దరఖాస్తులు ఆహ్వానించినప్పుడు పెద్ద ఎత్తున అప్లికేషన్లు ఇచ్చారు. తాము చేసిన ప్రజాసేవతో పాటు.. కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవల గురించి పూర్తి స్థాయిలో వివరిస్తున్నారు. షర్మిల అందరితోనూ ఓపికగా మాట్లాడి వీలైనంత బలమైన నేతల్ని ఖరారు చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. ఏపీ కాంగ్రెస్ కార్యాలయం అయిన విజయవాడలోని ఆంధ్రరత్న భవన్ గతంలో నిర్మానుష్యంగా ఉండేది. షర్మిల బాధ్యతలు చేపట్టిన తర్వాత కార్యకర్తల సందడి కనిపిస్తోంది. ప్రతీ రోజూ.. ఆంధ్రరత్న భవన్‌లో కార్యకర్తలు పెద్ద సంఖ్యలో కనిపిస్తున్నారు. ఈ సారి అంతో ఇంతో బలమైన అభ్యర్థులను ఎంపిక చేస్తామని షర్మిల నమ్మకంతో ఉన్నారు. ఈ రోజుతో.. అభ్యర్థుల ఎంపిక ప్రక్రియకు విరామం ఇస్తారు. మార్చి ఒకటో తేదీన తిరుపతిలో.. ప్రత్యేకహోదా పై సంకల్ప ప్రకటన చేయనున్నారు. ప్రధాని మోదీ తిరుపతిలో ప్రత్యేకహోదా ఇస్తామని చెప్పి.. తర్వాత మోసం చేసినందున..తాము అక్కడే ప్రతిజ్ఞ చేస్తామని షర్మిల అంటున్నారు. మరో పది రోజుల్లో ఎన్నికల షెడ్యూల్ వచ్చే అవకాశం ఉంది. ఈ లోపే అభ్యర్థుల్ని ఖరారు చేసి విస్తృతంగా ప్రచారం చేయాలని నిర్ణయించుకున్నారు. ఇతర పార్టీల్లో చోటు దక్కని వారు..కాంగ్రెస్ తరపున పోటీ చేసేందుకు వస్తారని షర్మిల భావిస్తున్నారు. కాంగ్రెస్ అగ్రనేతలతోబహిరంగసభలు ఏర్పాటు చేస్తున్నారు. కాంగ్రెస్ ముఖ్యమంత్రులు రేవంత్ రెడ్డి, సిద్ధరామయ్యలను ఆహ్వానించి .. ప్రచారం చేయాలనుకుంటున్నారు. ఈ సారి ఓటు బ్యాంక్ పెంచుకోవాలన్న లక్ష్యంతో షర్మిల ఉన్నారు.

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ రఘువర్మ మీడియా సమావేశం

శ్రీకాకుళం,పాలకొండలో ఉత్తరాంధ్ర టీచర్స్ ఎమ్మెల్సీ పాకలపాటి రఘువర్మ మీడియా సమావేశంలో పాల్గొన్నారు. రఘువర్మ మాట్లాడుతూ... ప్రభుత్వం నేడు అనుసరిస్తున్న విధానాలను వివరించారు. సిపిఎస్ ను రద్దు చేయాలని, పిఆర్సీని వెంటనే రిలీజ్ చేయాలని ,నేటి వరకు ఉన్న డీఎలు ఇవ్వాలని,పి ఎఫ్ బకాయిలను ఇవ్వాలని సూచించారు.ప్రభుత్వం విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేయకుండా అభివృద్ధి దిశగా అడుగులు వేయాలని సూచన చేశారు. 117 జి వో ను వెంటనే రద్దు చేయాలని రఘువర్మ కోరారు .మూడు నాలుగు తరగతుల విలీనం ప్రాథమిక వ్యవస్థకే గొడ్డలి పెట్టని అభివర్ణించారు .50 వేల పోస్టులు ఖాళీగా ఉన్న 6000 పోస్టులకే డీఎస్సీ ఇవ్వడం చాలా దారుణమని అన్నారు. అదే విధంగా ఎలక్షన్ వ్యవస్థ అవగాహన లేని సచివాలయ సిబ్బంది, వాలంటీర్లతో ఎన్నికల నిర్వహణ చేయాలని ప్రభుత్వం చేస్తున్న ఈ ప్రయత్నాన్ని విరమించుకొవాలని కోరారు.

# వంగవీటి దారెటు...



విజయవాడ, మార్చి 1, బెజవాడ పొలిటికల్ గ్రౌండ్‌పై ఉండే సాలిడ్ ఐకాన్ లీడర్లలో వంగవీటి రాధా కూడా ఒకరు. ఈసారి వంగవీటి రాధా పోటీ ఎక్కడ.? ఇదే ప్రశ్న రాధా అభిమానులను తొలిచేస్తోంది. టీడీపీ ఫస్ట్‌లిస్ట్‌లో రాధా పేరు లేకపోవడం..మరోవైపు రాధా రీఎంట్రీకి వైసీపీ ప్రయత్నిస్తుండం హాట్‌టాపిక్‌గా మారింది.టీడీపీ-జనసేన ఫస్ట్ లిస్ట్‌తో ఏపీ రాజకీయాలు మరింత ఆసక్తిగా మారాయి. పొత్తుపార్టీల్లో టికెట్ దక్కని అసంతృప్త నేతలపై అధికార వైసీపీ దృష్టిపెట్టింది. ఇదే క్రమంలో వంగవీటి రాధాకు వైసీపీ ఆఫర్ ఇచ్చినట్టు తెలుస్తోంది. రాధా తిరిగి పార్టీలోకి వస్తే మచిలీపట్నం ఎంపీ టికెట్ ఇచ్చే యోచనలో వైసీపీ ఉన్నట్లు సమాచారం. ఈ మేరకు రాధాతో వైసీపీ నేతలు పేర్ని నాని, కొడాలి నాని ప్రయత్నాలు చేస్తున్నారు. గతంలోనూ రాధాతో భేటీయై పార్టీలోకి ఆహ్వానించారు వైసీపీ ఎంపీ మిథున్‌రెడ్డి. అయితే ఇప్పటివరకూ తన నిర్ణయాన్ని ప్రకటించలేదు వంగవీటి రాధా. 2019లోనే రాధాకు బందరు ఎంపీ టికెట్ ఆఫర్ చేసింది వైసీపీ. అయితే ఎమ్మెల్యే టికెట్ కోసం పట్టుబట్టి పార్టీకి దూరమయ్యారు. ఇప్పుడు కీలక ఎన్నికల నేపథ్యంలో టీడీపీలో ఉన్న రాధాతో మరోసారి టచ్‌లోకి వచ్చారు వైసీపీ నేతలు. ఉమ్మడి క్రిష్ణా జిల్లా రాజకీయాల్లో ఒకింత పట్టున్న నేత వంగవీటి రాధా. సామాజికవర్గం.. ప్లస్ బ్రాండ్ నేమ్ రెండూ కలిపి.. ఆయనకంటూ ప్రత్యేకమైన ఓటుబ్యాంకు ఎప్పటికీ పదిలంగా ఉంటుంది. 2004లో కాంగ్రెస్ పార్టీ ద్వారా రాజకీయాల్లోకి వచ్చిన రాధా..విజయవాడ తూర్పు నియోజకవర్గం నుండి పోటీచేసి గెలుపొందారు. అయితే 2008లో ప్రజారాజ్యం పార్టీలో చేరిన వంగవీటి రాధా.. 2009 ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి మల్లాది విష్ణు చేతిలో ఓడిపోయారు. 2014 ఎన్నికల ముందు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరి పోటీ చేసి.. టీడీపీ అభ్యర్థి గద్దె రామ్మోహన్ రావు చేతిలో ఓటమిపాలయ్యారు. 2019 అసెంబ్లీ ఎన్నికల్లో విజయవాడ తూర్పు నియోజకవర్గం టికెట్ దక్కకపోవడంతో ఆ పార్టీని వీడిన వంగవీటి రంగా..టీడీపీ చేరారు. టీడీపీ-జనసేన మొదటి జాబితాలో రాధాకు చోటు దక్కకపోవడం కృష్ణా జిల్లాలో ఇప్పుడు హాట్‌టాపిక్‌గా మారింది. విజయవాడ సెంట్రల్ స్థానంపై రాధా ఆశలు పెట్టుకుంటే.. ఆ స్థానాన్ని బోండా ఉమా ఖాతాలో వేశారు చంద్రబాబు. 2009లో పుట్టుకొచ్చిన విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం అంతకు ముందు విజయవాడ ఈస్ట్‌లో భాగంగా ఉండేది. 1985లో వంగవీటి రంగా ఇక్కడినుంచే మొదటిసారి గెలిచారు. ఆ తరువాత వంగవీటి రత్నకుమారి వరుసగా రెండుసార్లు, 2004లో వంగవీటి రాధా మొదటిసారి సెంట్రల్‌లోనే గెలిచి అసెంబ్లీకెళ్లారు. ఇలా వంగవీటి ఫ్యామిలీకి కలిసొచ్చిన నియోజకవర్గాన్ని బొండా ఉమ ఎగరేసుకుపోయారు. కానీ.. మైలవరం, పెనమలూరు, విజయవాడ వెస్ట్, అవనిగడ్డ సెగ్మెంట్లను పెండింగ్‌లో ఉంచి సస్పెన్స్‌ను కంటిన్యూ చేస్తున్నారు చంద్రబాబు. కానీ.. ఆయా స్థానాల్లో ఇప్పటికే చాలామంది నేతలు క్యూలో ఉన్నారు. మైలవరం, పెనమలూరు టిక్కెట్ల కోసం విపరీతమైన పోటీ ఉ ంది.దాదాపు రెండు దశాబ్దాల పాటు బెజవాడ రాజకీయాలతో విడదీయరాని బంధం ఉంది రాధాకు. కొన్నాళ్లు క్రియాశీల రాజకీయాలకు దూరంగా ఉ న్నా, సెంకడ్ ఇన్నింగ్స్ గ్రాండ్‌గా మొదలుపెట్టారు. పార్టీలకు అతీతంగా రంగా విగ్రహావిష్కరణలో, సేవా కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు రాధా. ఇప్పుడు రాజకీయ చౌరస్తాలో నిలబడ్డారు. టీడీపీ నుంచి సానుకూల సంకేతాలు రాకపోతే ఆయన వైసీపీ వైపు చూస్తారా..? లేక నచ్చిన సీటు దక్కించుకుని బరిలోకి దిగుతారా..? చూడాలి. వంగవీటి అభిమానులు మాత్రం తమ నేత ఈ సారి ఎలాగైనా బరిలో నిలవాలని కోరుకుంటున్నారు.

# రిమాండ్ కు ప్రత్తిపాటి పుల్లారావు కుమారుడు

గుంటూరు, మార్చి 1 మాజీ మంత్రి టీడీపీ నేత ప్రతిపాటి పుల్లారావు కుమారుడు శరత్‌ను ఆంధ్రప్రదేశ్ పోలీసులు అరెస్టు చేశారు. గురువారం ఉ దయాన్నే అదుపులోకి తీసుకున్న పోలీసులు అర్థరాత్రి ఆయన్ని మెజిస్ట్రేట్ ముందు హాజరుపరిచారు. అప్పటి వరకు వివిధ ప్రాంతాల్లో తిప్పుతూనే ఉ న్నారు. ఉదయం అరెస్టు చేసిన సాయంత్రం వరకు అసలు ఎవరు అరెస్టు చేశారు ఎందుకు అరెస్టు చేశారో కూడా కుటుంబ సభ్యులకు తెలియలేదు. సాయంత్రానికి అందరికీ తెలియడంతో మరింత ఆందోళన మొదలైంది.జీఎస్టీ ఎగవేత, నిర్మాణ పనుల్లో నిధులు మళ్లించారన్న ఆరోపణలతో ప్రత్తిపాటి శరత్‌ను అరెస్టు చేశారు. రాష్ట్ర డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ ఇచ్చిన ఫిర్యాదుతో ఆయన్ని హైదరాబాద్‌లో అదుపులోకి తీసుకున్నారు. ఫిర్యాదు మేరకు శరత్‌తోపాటు ప్రత్తిపాటి పుల్లారావు భార్య, బావమరిది మరో ఏడుగురిని సహ నిందితులుగా చేర్చారు. వీరిపై విజయవాడలోని మాచవరం పీఎస్‌లో కేసు నమోదు అయింది. ప్రత్తిపాటి పుల్లారావు కుమారు అండ్ ఫ్యామిలీ భాగస్వాములుగా ఉన్న అవెక్సా కార్పొరేషన్‌లో అక్రమాలు జరిగాయని దీనిపై 16 కోట్ల రూపాయలు ఫైన్ ఎందుకు వేయకూడదని సెంట్రల్ గవర్నమెంట్ ఏజెన్సీ డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ జీఎస్టీ ఇంటెలిజెన్స్ నోటీసులు ఇచ్చింది. 2022 ఆగస్టులో ఈ నోటీసులు ఇచ్చింది. దీని ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు ప్రారంభించింది. విజయవాడ పోలీసులు ఢిల్లీ, హైదరాబాద్, విజయవాడలో కాపు కాసి శరత్‌ను హైదరాబాద్‌లో అదుపులోకి తీసుకున్నారు. ఆయనపై 420,409,467,471,477(ఏ), 120(బి) రెడ్‌విత్ 34 కింద కేసులు రిజిస్టర్ చేశారు. హైడ్రామా మధ్య అర్థరాత్రి ఆయన్ని విజయవాడలోని మెజిస్ట్రేట్ ముందు హాజరుపరిచారు. పోలీసుల వాదనతో ఏకీభవించిన మెజిస్ట్రేట్ ఆయనకు 14 రోజుల రిమాండ్ విధించారు. అర్థరాత్రి న్యాయమూర్తి నివాసంలో శరత్‌ను హాజరుపరిచారు పోలీసులు. ఆయన్ని రిమాండ్‌కు తరలించాలని పోలీసును వాదించారు. వద్దని శరత్ తరఫున వాదనలు సాగాయి. సుమారు రెండు గంటల పాటు ఈ వాదనలు కొనసాగాయి. ప్రాసిక్యూషన్ వాదనలతో ఏకీభవించిన న్యాయమూర్తి శరత్‌కు 14 రోజులపాటు రిమాండ్ విధించారు. 14 రోజుల రిమాండ్ విధించినందున ఆయన్ని విజయవాడ సబ్ జైల్‌కు తరలించారు.హైదరాబాద్ కేంద్రంగా పని చేస్తున్న అవెక్సా కార్పొరేషన్‌కు నెల్లూరు, విజయనగరంలో కార్యాలయాలు ఉన్నాయి. ఇందులో ప్రత్తిపాటి పుల్లారావు భార్య వెంకాయమ్మ డైరెక్టర్‌గా ఉన్నారు. ఆయన కుమారుడు శరత్ అడిషనల్ డైరెక్టర్‌గా ఉన్నారు. ఈ కంపెనీ ఆంధ్రప్రదేశ్‌లో పలు ప్రభుత్వ నిర్మాణ కార్యక్రమాలు చేపట్టి వాటిని పూర్తి చేయకుండానే బోగస్ ఇన్వాయిస్‌లతో బిల్లులు డ్రా చేసుకుందని ఇందులో జీఎస్టీ ఎగ్గొట్టిందని ఇప్పుడు వెలుగులోకి వచ్చింది. ఆ సంస్థ చేపట్టిన పనుల్లో సీఆర్డీఏ పరిధిలో రోడ్లు, కాల్వల నిర్మాణం, సివరేజ్ పనులు కూడా ఉన్నాయి. ఇలా వివిధ పనుల్లో ఆ కంపెనీ 66,03,89,574 రూపాయల ప్రజాధనాన్ని కొల్లగట్టిందని పోలీసులు కేసు రిజిస్టర్ చేసింది. దీనిపై ఇప్పుడు దర్యాప్తు జరుగుతోంది. అవెక్సా కార్పొరేషన్‌కు ప్రత్తిపాటి పుల్లారావు కుమారుడు కేవలం 66 రోజులే అదనపు డైరెక్టర్‌గా ఉ న్నారని టీడీపీ వాదిస్తోంది. ఆయన 2019 డిసెంబర్ 9 నుంచి 2020 ఫిబ్రవరి 14 వరకు మాత్రమే ఆ పదవిలో ఉన్నారని ఆ సమయంలో ఎలాంటి అవకతవకలు జరగలేదన్నారు. ప్రస్తుతం ఈ కంపెనీకి జోగేశ్వరరావు డైరెక్టర్‌గా, నాగమణి అదనపు డైరెక్టర్‌గా ఉన్నారని చెబుతున్నారు. నిందితుల జాబితాలో ఉన్న వారిలో ఎవరికీ సంస్థతో సంబంధం లేదని అంటున్నారు. కుమారుడి అరెస్టు విషయం తెలుసుకున్న ప్రత్తిపాటి పుల్లారావు ఎమోషన్ అయ్యారు. విజయవాడలోని పార్టీ కార్యాలయానికి వచ్చిన ఆయన సహచర నేతలతో మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రభుత్వ కక్ష సాధింపులు గుర్తు చేసుకొని కన్నీటి పర్యంతమయ్యారు. ఉదయం అరెస్టు చేసిన పోలీసులు రాత్రికి ఓ ప్రెస్ నోట్ రిలీజ్ చేశారు. బోగస్ బిల్లులు సృష్టించి అక్రమాలకు పాల్పడినందుకు అరెస్టు చేశామని అందులో పేర్కొన్నారు. చివరకు మెజిస్ట్రేట్ ముందు హాజరుపరిచే టైంలో శరత్‌తో ప్రత్తిపాటి పుల్లారావు మాట్లాడారు. ధైర్యం చెప్పారు.

# జగన్ పై దస్తగిరి పోటీ

కడప, మార్చి 1వివేకా కేసులో కీలక నిందితుడు ఉంటూ అప్రూవర్ గా మారిన దస్తగిరి రాజకీయ రంగప్రవేశం చేశారు. రానున్న ఎన్నికల్లో పులివెందుల నుంచి సీఎం జగన్ పై పోటీ చేయనున్నారు. జైభీమ్ పార్టీలో చేరిన ఆయనకు పార్టీ అధ్యక్షుడు జడ శ్రవణ్ కుమార్ పులివెందుల సీటు ఖరారు చేశారు.మాజీమంత్రి వివేకా హత్యకేసులో కీలక నిందితుడిగా ఉన్న దస్తగిరి రాజకీయాల్లో చేరారు. రానున్న ఎన్నికల్లో పులివెందుల నియోజకవర్గం నుంచి సీఎం జగన్( పై పోటీకి సై అన్నారు. ఈ మేరకు జైభీమ్ పార్టీలో చేరిన ఆయనకు పార్టీ అధ్యక్షుడు కండువా కప్పి సాధరంగా స్వాగతం పలికారు. దస్తగిరికి జైభీమ్ పార్టీ తరఫున పులివెందుల సీటు కన్ఫార్మ్ చేశారు. వివేకా హత్య కేసుతో రాష్ట్రవ్యాప్తంగా ఫేమస్ అయిన దస్తగిరి ఆ తర్వాత తాను చేసిన తప్పును సీబీఐ అధికారుల ముందు ఒప్పుకుని అప్రూవర్ గా మారారు. కడప ఎంపీ అవినాష్ రెడ్డి, వారి అనుచరులే వివేకాను హత్య చేశారని సాక్ష్యం చెప్పారు. ఆ తర్వాత బెయిల్ పై బయటకు వచ్చిన దస్తగిరికి అవినాష్‌అనుచరుల నుంచి పెద్దఎత్తున బెదిరింపులు వచ్చాయి. ప్రత్యర్థుల నుంచి ప్రాణహానీ ఉండటంతో సీబీఐ సూచన మేరకు దస్తగిరికి ప్రత్యేకంగా గన్ మెన్లతో రక్షణ కల్పించారు. అయినా సరే ఆయనపై తప్పుడు కేసులు పెట్టి మళ్లీ జైలుకు పంపారు. ప్రభుత్వం నియమించిన గన్ మెన్లు నా చుట్టూ ఉన్నప్పుడు తాను బెదిరింపులు, కిడ్నాప్ లకు ఎలా పాల్పడతానన్న వినిపించుకోలేదు. దాదాపు వందరోజుల పాటు కడప జిల్లా జైలులో ఉ న్న దస్తగిరి ఇటీవలే విడుదలయ్యారు.జైలు నుంచి బయటకు వచ్చిన దస్తగిరి ముఖ్యమంత్రి జగన్ పై షాకింగ్ కామెంట్స్ చేశారు. జైలులో తనతో మరోసారి బేరమాడారని రూ.20 కోట్లు అడ్వాన్స్ ఇవ్వచూపారన్నారు. అబద్ధపు సాక్ష్యం చెప్పకుంటే చంపేస్తామని బెదిరించారన్నారు. తాను చావుకు తెగించానన్ని...పులివెందులలో అవినాష్ ఇంటిపక్కనే ఉంటానంటూ సవాల్ విసిరారు. ముఖ్యమంత్రి జగన్ పైనా తీవ్ర విమర్శలు చేశాడు. గత ఎన్నికల్లో వివేకా హత్యను అడ్డం పెట్టుకుని జగన్ ఎన్నికల్లో గెలిచాడని... ఐదేళ్లు అధికారంలో ఉన్న జగన్ ఇప్పుడు వివేకాను ఎవరు చంపారో చెప్పిన తర్వాతే పులివెందులలో ఓట్లు అడగాలని నిలదీశారు.రాజకీయం అండ చూసుకుని తన జీవితంతో ఆడుకుంటున్నారని...అందుకే అదే రాజకీయాల్లోకి వస్తానని అప్పుడే శపథం చేశారు. అన్నట్లుగానే దస్తగిరి రాజకీయ రంగ ప్రవేశం చేశారు. జైభీమ్ పార్టీలో చేరిన ఆయన...ఏకంగా ముఖ్యమంత్రి జగన్ పైనే పోటీకి దిగారు. వివేకాను ఎవరు చంపారో చెప్పే ధైర్యం తనకు ఉందని....ఆ ధైర్యం జగన్ కు ఉందా అని ప్రశ్నించారు. ఖచ్చితంగా సీఎం జగన్ కు పోటీ ఇస్తానని తెలిపారు. ఏళ్ల తరబడి ఆ కుటుంబమే ఇక్కడ పాలిస్తోందని..తనలాగా వారి చేతిలో మోసపోయిన వారందరూ తనకు మద్దతుగా నిలవాలని దస్తగిరి పిలుపునిచ్చాడు. ఐక్యంగా అందరం కలిసి పోరాడదామన్నారు.

# రామేశ్వరం కేఫ్ లో పేలుళ్లు

చెన్నై, మార్చి 1బెంగళూరులోని రామేశ్వరం కేఫ్‌లో భారీ పేలుడు అలజడి సృష్టించింది. ఈ ఘటనలో ఐదుగురికి తీవ్ర గాయాలయ్యాయి. గ్యాస్ సిలిండర్ పేలినట్టు అనుమానిస్తున్నారు. భారీ శబ్దం రావడం వల్ల స్థానికులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. ఊంఒ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ పేలుడు సంభవించింది. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. గాయపడ్డవారిని ఆసుపత్రికి తరలించారు. నిత్యం రద్దీతో ఉండే రామేశ్వరం కేఫ్‌లో ఈ ప్రమాదం జరగడం సంచలనమైంది. గాయపడ్డ వాళ్లలో ముగ్గురు కేఫ్ సిబ్బందితో పాటు ఓ కస్టమర్ ఉన్నట్టు తెలుస్తోంది. మధ్యాహ్నం 1గంట ప్రాంతంలో కేఫ్‌లో ఓ బ్యాగ్ పెట్టారని, అందులో పేలుడు పదార్థం ఉందని అనుమానిస్తున్నారు. పేలుడు సంభవించిన వెంటనే అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుంది. ఈ పేలుడు శబ్దానికి స్థానికులు తీవ్ర భయాందోళనలకు లోనయ్యారు. కేఫ్ పరిసర ప్రాంతాల్లో గందరగోళం నెలకొంది.

## డంపింగ్ యార్డ్ పరిశీలించిన ఎమ్మెల్యే అనంత

అనంతపురం, మార్చి 1 :అనంతపురం నగర శివారులోని గుత్తి రోడ్డులో ఉ న్న డంపింగ్ యార్డ్ను కమిషనర్ మేఘ స్వరూప్తో కలిసి ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పరిశీలించారు. గురువారం రాత్రి డంపింగ్ యార్డ్లో అగ్ని ప్రమాదం చోటు చేసుకోవడంతో అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేసిన ఎమ్మెల్యే అనంత.. శుక్రవారం ఉదయాన్నే అక్కడికి వెళ్లి పరిస్థితిని సమీక్షించారు. ప్రమాదానికి గల కారణాలను డంపింగ్ యార్డ్ వద్ద పని చేసే సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అగ్నిమాపక శాఖ అధికారులతో మాట్లాడారు. ఇక్కడ ఒకేసారి మంటలు చుట్టూ వ్యాపించడం పట్ల వారు అనుమానం వ్యక్తం చేశారు. కాగా సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, బయటి వ్యక్తుల కదలికలపై నిఘా ఉంచాలని కమిషనర్ మేఘ స్వరూప్ సూచించారు. మంటలు అదుపులోకి వచ్చాయని, అయితే కింది భాగంలో అగ్ని కీలలు ఉ ండే అవకాశం ఉన్న నేపథ్యంలో ఎక్కడా మంటలు చెలరేగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. డంపింగ్ యార్డ్ వద్ద ఎలాంటి పరిస్థితి ఉన్నా తమకు సమాచారం అందించాలని ఎమ్మెల్యే అనంత, కమిషనర్ మేఘ స్వరూప్ తెలియజేశారు.

## రోడ్డు ప్రమాదంలో వైకాపా సోషల్ మీడియా కన్వీనర్ మలసాని భరత్ కుమార్ రెడ్డి మృతి

రాయచోటి ,అన్నమయ్య జిల్లా రాయచోటి మండలం బోయపల్లి వద్ద రాయచోటి-గాలివీడు రహదారి పై ట్రాక్టర్ ను బైక్ అదుపుతప్పి ఢీకొంది. ఈ ప్రమాదంలో బైక్ పై వెళ్తున్న వైయస్సార్సీపి సోషల్ మీడియా అన్నమయ్య జిల్లా కన్వీనర్ మలసాని భరత్ కుమార్ రెడ్డి అక్కడికక్కడే దుర్మరణం చెందగా అతని స్నేహితుడు గజపతి గాయపడ్డాడు. భరత్ కుమార్ రెడ్డి రామాపురం మండలంలో ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి చేపట్టిన ఎన్నికల ప్రచారంలో పాల్గొని తిరిగి తన స్నేహితుడు తో కలిసి బైక్ పై తన స్వగ్రామమైన గాలివీడుకు వెళ్తుండగా మార్గమధ్యంలో ప్రమాదం చోటు చేసుకుంది. భరత్ కుమార్ రెడ్డి మృతదేహాన్ని పోలీసులు పోస్టుమార్టం కోసం రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రిలోని మార్చురీ కి తరలించారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి ఆస్పత్రి కి చేరుకొని భరత్ కుమార్ రెడ్డి మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించి మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. వైఎస్ఆర్సిపి, తాను ఓ మంచి కార్యకర్తను కోల్పోవడం బాధాకరమైన విషయమని ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి విచారం వ్యక్తం చేశారు.

## హంగామాతో టీడీపీ ప్రచారం షురూ

కళ్యాణదుర్గం,టీడీపీ కళ్యాణదుర్గం నియోజకవర్గ అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబు భారీ హంగామాతో తన ప్రచారాన్ని ప్రారంభించారు. పార్టీ అభ్యర్థిత్వం ఖరారయ్యాక ఆయన తొలిసారి పట్టణానికి వచ్చారు. అనంతపురం నుంచి వందలాది వాహనాలతో బయలుదేరి కళ్యాణదుర్గంలో ర్యాలీ నిర్వహించారు. సురేంద్రబాబు వస్తున్నారన్న సమాచారంతో నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి భారీ ఎత్తున కార్యకర్తలు, నాయకులు పట్టణానికి చేరుకున్నారు. టీ సర్కిల్లో బాణసంచా పేల్చి ఆయనను స్వాగతించారు. ఈ సందర్భంగా సురేంద్రబాబు మాట్లాడుతూ, కళ్యాణదుర్గం టీడీపీకి కంచుకోట అని, స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలిసి పనిచేస్తానని అన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే జీడిపల్లి, కుందుర్పి బ్రాంచ్ కెనాల్ పనులను పూర్తి చేస్తామని అన్నారు. నియోజకవర్గ ప్రజలు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న 114 చెరువులకు నీరు ఇచ్చే కలను సాకారం చేస్తానని హామీ ఇచ్చారు.

## కుప్పంలో ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించిన తెదేపా నేతలు

చిత్తూరు ,చిత్తూరు జిల్లా, కుప్పంలో టీడీపీ నేతలు ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. ముందుగా కుప్పం పట్టణంలో వెలసిన శ్రీ తిరుపతి గంగమ్మ దేవస్థానంలో టిడిపి నేతలు ప్రచార పత్రికకు పూజలను నిర్వహించి, ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ మరియు కుప్పం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ మునిరత్నం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికి వెళ్లి ప్రచార పత్రికను అందజేసి రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ఓటు వేయాలని కోరారు. కుప్పం అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యమని ప్రజలకు వివరించారు. రాబోయే ఎన్నికల్లో కుప్పంలో చంద్రబాబుకు లక్ష ఓట్ల మెజారిటీతో గెలిపించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో టిడిపి,జనసేన నేతలు నరేష్, రాజ్ కుమార్, ప్రేమ్ కుమార్, ప్రతాప్, సత్యేంద్ర శేఖర్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీలపై డిజిటల్ మానిటరింగ్ కుదరదు: సుప్రీంకోర్టు



న్యూఢిల్లీ: పార్లమెంట్‌కు ఎంపికైన నేతలను డిజిటల్‌గా మానిటర్ చేయాలని దాఖలైన పిటీషన్‌ను ఇవాళ సుప్రీంకోర్టు కొట్టిపారేసింది. మెరుగైన పాలనను అందించేందుకు డిజిటల్ మానిటరింగ్ చేయాలని సురిందర్ నాథ్ కుంద్రా పిటీషన్ దాఖలు చేశారు. సీజే డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని బెంచ్ ఈ కేసును వాదించింది. ఆ బెంచ్‌లో జస్టిస్ జేబీ పర్దివాలా, జస్టిస్ మనోజ్ మిశ్రాలు ఉన్నారు. చట్టసభప్రతినిధులకు చిప్‌లు పెట్టి మానిటర్ చేయాలన్న ఆదేశాలను కోర్టు ఎలా ఇవ్వగలుగుతుందని ధర్మాసనం తెలిపింది. ఎంపీలకు కూడా రైట్ టు ప్రైవసీ వర్తిస్తుందని కోర్టు చెప్పింది. ఎంపీల కాళ్లకు, చేతులకు చిప్‌లను పెట్టి వాళ్లను మానిటర్ చేయలేమని, నేరస్థులకు మాత్రమే అలా జరుగుతుందని, నేతలను డిజిటల్‌గా నిఘా పెట్టడం కుదరదని, ఎందుకంటే వాళ్లకు ప్రైవసీ హక్కు ఉంటుందని ధర్మాసనం తెలిపింది.

## బాలికలు అన్ని రంగాలలో రాణించాలి.

అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న ఐసిడిఎస్ సూపర్వైజర్ లక్ష్మీదేవి.



నంద్యాల/రుద్రవరం-శ్రీ ప్రస్థానం:-బాలికలు విద్యతోపాటు అన్ని రంగాలలో రాణించాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ లక్ష్మీదేవి తెలిపారు. శుక్రవారం రుద్రవరంలోని కస్తూర్బా గురుకుల పాఠశాలలోబేటి బచావో, బేటి పడావో కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలికల విద్య ఉన్నతి బాలికల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం బేటి బచావో బేటి పడావో పథకాన్ని తీసుకొని రావడం జరిగిందన్నారు. బాల్య వివాహాలు చేయడం వలన కలిగే నష్టాలు ఇబ్బందులు గురించి తెలియజేయడం జరిగిందన్నారు.మహిళా పోలీస్ విద్యార్థులకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ గురించి అవగాహన కల్పించారు. లింగ వివక్షత గురించి తెలియజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి మహిళా పోలీస్ సామక్క, స్కూల్ టీచర్స్,అంగన్వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రజలు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి.

ఆళ్లగడ్డ మార్కెట్ యార్డ్ చైర్మన్ గంధం వీరరాఘువ రెడ్డి.

ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో మాట్లాడుతున్న వైద్యాధికారులు.



నంద్యాల/రుద్రవరం-శ్రీ ప్రస్థానం:-గ్రామాలలో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని గ్రామీణ ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆళ్లగడ్డమార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ గంధం వీర రాఘవరెడ్డి గ్రామ సర్పంచ్ గంధం సావిత్రమ్మ కోరారు. మండలంలోని ఆర్ నాగలవరం గ్రామంలో శుక్రవారం రెండవ విడత జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంలో పాల్గొన్న గ్రామస్తులకు వైద్యాధికారులు జయలక్ష్మి, ప్రశాంత్ , శివాని జనరల్ ఓపి అండ్ సర్జన్ వైద్య సేవలు అందించారు. వైద్య సేవలు చేయించుకున్న పేషెంట్లకు వైద్య సిబ్బంది ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ రామచంద్రారెడ్డి పంచాయతీ కార్యదర్శి ఓబులేసు , వీఆర్వో, పుల్లయ్య అంగన్వాడి కార్యకర్తలు వర్కర్స్, ఐ సి డి ఎస్ సిబ్బంది, వైద్య సిబ్బంది, సచివాలయం సిబ్బంది, గ్రామ వాలంటీర్లు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు .

## పలువురు ప్రముఖుల మద్దతు కోరిన ఎమ్మెల్యే చినరాజప్ప

సామర్లకోట శ్రీ ప్రస్థానం ప్రతినిధి:రానున్న సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయానికి కృషి చేయాలని పెద్దాపురం నియోజకవర్గంలోని పలువురు ప్రముఖులను కలసి ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప మద్దతు కోరారు.శుక్రవారం ఆయన సామర్లకోట మండలం హుస్సేన్ పురం గ్రామంలోని శ్రీ వెంకట రామ ఆయిల్ మిల్లు నేమాని సుబ్బారావు,మహేష్ కుటుంబాలను కలసి రానున్న ఎన్నికల్లో ఆయన అభ్యర్థిత్వాన్ని బలపరచాలని కోరారు.అదేవిధంగా సామర్లకోట పట్టణంలోని డా.యార్లగడ్డ సత్యనారాయణ,బిక్కిన సాయి,గోలి కోటేశ్వరరావు,తదితర ప్రముఖుల కుటుంబాలను మద్దతు కోరారు.అనంతరం పట్టణానికి చెందిన పలువురు మాజీ కౌన్సిలర్లు సప్ప సుబ్రహ్మణ్యం,గండేటి సూర్యకుమారి లకు రాజప్ప తెలుగుదేశం పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు అడబాల కుమారస్వామి,బడుగు శ్రీకాంత్,కంటే జగదీశ్ మోహన్,వల్లూరి దొరబాబు,గుమ్మళ్ల రామకృష్ణ ,బలుసు వాసు,యార్లగడ్డ రవిచంద్ర ప్రసాద్,తాతపూడి కృష్ణ బాబు,పడాల వీరబాబు,నిమ్మకాయల కిరణ్,తాతపూడి అరుణ్ వంశీ,గోల్తి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# బేవరేజ్ హమాలీల అర్ధనగ్న ప్రదర్శన




సామర్లకోట శ్రీ ప్రస్థానం ప్రతినిధి:బేవరేజ్ హమాలీల రాష్ట్ర యూనియన్ పిలుపు మేరకు సామర్లకోట బేవరేజ్ డిపో వద్ద హమాలీలు శుక్రవారం అర్ధనగ్న ప్రదర్శన నిర్వహించారు.ఈ సందర్భంగా హమాలిస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి వి.కొండలరావు మాట్లాడుతూ గత సంవత్సరం 2023 అక్టోబర్ నెలతో ఎగుమతి రేట్లు కు సంబంధించి అగ్రిమెంట్ ముగిసిందన్నారు.నవంబర్ నుండి రేట్లు పెంచి నూతన ఒప్పందం అమలు చేయవలసి వుందన్నారు.ఎండి ని నాలుగు సార్లు కలసి వినతి పత్రం అందజేయడం జరిగిందని,ఎన్ని సార్లు కలసి మాట్లాడిన కాంట్రక్టర్ ను పిలిపించి చర్చలు జరిపుతాము అనిచెప్పి మూడు నెలలు నుండి కాలయాపన చేస్తూ వస్తున్నారన్నారు.ఒక ప్రక్క నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటాయని,ఇంటి పన్ను, చెత్త పన్ను,కరెంటు చార్జీలు,పెట్రోల్ డీజిల్ ధరలు విపరీతంగా పెరిగిపోయన్నారు.ఈ పరిస్థితిలో రోజూ వచ్చే కూలితో హమాలీ కుటుంబాలు గడవక ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు.తక్షణమే కార్పొరేషన్ యాజమాన్య కాంట్రాక్టర్ తో చర్చలు జరిపి వేతన ఒప్పందం అమలు చేయాలని,లేని పక్షంలో సమ్మె లోకి వెళ్ళవలసి ఉంటుందని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్ష కార్యదర్శిలు బి.ఆదినారాయణ,వి.అప్పలారాజు హమాలీలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మార్చి 7తేది మండల ప్రజా పరిషత్ సర్వ సభ్య సమావేశము

- యం పి డి ఒ సయ్యాదున్నిసా.

శ్రీ ప్రస్థానం / కోవెలకుంట్ల, మర్చి 1 :- కోవెలకుంట్ల మండలంలో ని స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయము లో మార్చి 7 వ తేదీన మండల ప్రజా పరిషత్ సర్వ సభ్య సమావేశము నిర్వహిస్తున్నట్లు యం పి డి ఒ సయ్యాదున్నిసా శుక్రవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు.మండల యం పి పి శ్రీమతి భీమిరెడ్డి రమాదేవి అధ్యక్షతన నిర్వహించబడుతుందన్నారు.కావున మండల పరిషత్తు ప్రాదేశిక నియోజకవర్గ సభ్యులు, జిల్లా ప్రాదేశిక నియోజకవర్గ సభ్యులు, మండల పరిషత్తు కో-ఆప్షన్ సభ్యులు మరియు మండలం నందలి అన్ని గ్రామా పంచాయతి సర్పంచులు, మండల పరిదిలోని అన్ని శాఖల అధికారులు, గ్రామా కార్యదర్శులు సదరు సమావేశమునకు తప్పక హాజరు కావలసినదిగా కోరడమైనది.గైర్హాజరు అయిన అధికారుల వివరములను సంబంధిత ఉన్నత అధికారులకు తెలియజేయబడుతాయని తెలిపారు.

# మార్చి 9న వికలాంగులు చలో అమరావతి

- విహెచ్పిఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు దేవరాజు.



శ్రీ ప్రస్థానం న్యూస్, కోవెలకుంట్ల మార్చి 9 వ తేదీన చలో అమరావతి కార్యక్రమం చేపట్టినట్టు శుక్రవారం నాడు విహెచ్పిఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు దేవరాజు ఒక ప్రకటనలో వికలాంగులకు తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం వికలాంగులపై సవతి తల్లి ప్రేమ కనపరుస్తుందని ఏ ఒక్క డిమాండ్ సక్రమంగా ఈ ప్రభుత్వం నెరవేర్చలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు మందకృష్ణ మాది నేతృత్వంలో ఈ నెల 9న గుంటూరులోనే నాగార్జున యూనివర్సిటీలో అన్ని పార్టీల వారితో కలిపి వికలాంగుల సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు. వికలాంగులకు 3000 నుండి 6000 పెన్షన్ పెంచుట, వికలాంగులకు 6 ఉచిత సిలిండర్లు పంపిణీ చేయుట వికలాంగులకు రాజకీయ రిజర్వేషన్ కలిగించడం వికలాంగులకు ఎటువంటి షూరిటీ లేకుండా ప్రభుత్వం ద్వారా 10 లక్షల రుణాలు కలిపించడం, వికలాంగుల 2016 అట్రాసిటీ చట్టం అమలు చేయటం, వికలాంగులకు ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇల్లు ప్రభుత్వమే నిర్మించుట తదితర 22 డిమాండ్ సాధనకై చలో వికలాంగుల కార్యక్రమం అమరావతి చేపట్టినట్లు ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమం లో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో వికలాంగుల నాయకులు గాయత్రి, ఓబులేసు, రాజు, విజయ్ కుమార్ వికలాంగులు పాల్గొన్నారు.

# అధికార పార్టీ తలుచుకుంటే బహిరంగ చర్చా వేదిక పెట్టొచ్చు.



యెందుకు బహిరంగ చర్చ జరగనివ్వడం లేదు.

ఎట్టకేలకు బహిరంగ చర్చ రక్తికట్టించిన ఇరు పార్టీలనాయకులు.

పలయనం చిత్తగించాడంటున్న మాజీ ఎమ్మెల్యే.

మాజీ ఎమ్మెల్యే పాచికుల పారలేదంటున్న స్థానిక ఎమ్మెల్యే



అనపర్తి శ్రీ ప్రస్థానం ప్రతినిధి1 మార్చి:తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం లో బహిరంగ చర్చ ఎట్టకేలకు ఇరుపార్టీల వారు బాగా రక్తి కట్టించారని ప్రజలు అనుకుంటున్నారు. స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి అవినీతి చేశాడంటూ గత మూడు సంవత్సరాలుగా మాజీ ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ప్రచారం చేస్తూ చర్చికి రమ్మంటున్న విషయం విదితమే అయితే అందులో భాగంగా గత నెల స్థానిక ఎమ్మెల్యే ఇంటికి వెళ్లి అతను చేసిన అవినీతికి బహిరంగచర్చకు రమ్మంటూ ఒక పాంప్లెట్ ఇవ్వడంతో ఈ గందరగోళం మొదలైంది నేను ఇంటి వద్ద లేనప్పుడు దాడులకు రావడం కాదు నేను ఉన్నప్పుడు రావాలని సవాల్ విసరగా మాజీ ఎమ్మెల్యే నేను దాడికి రాలేదు బహిరంగ చర్చకు రమ్మన్నానంటూ అవినీతిపై చర్చకు మార్చి ఒకటో తారీఖున వస్తానని సవాల్ విస్తరణ జరిగింది. అందులో భాగంగా గురువారం రాత్రి నుండి అనపర్తి నియోజకవర్గం లో హడావిడి మొదలైంది రాత్రికి రాత్రి మాజీ ఎమ్మెల్యే బయటకు రాకుండా పోలీస్ బలగాలు ఇంటి చుట్టూ ఏర్పాటు చేయగా స్థానిక ఎమ్మెల్యే వైసీపీ కార్యకర్తలకు పిలుపునివ్వడం జరిగింది ఇదంతా వీక్షిస్తున్న ప్రజలు సవాళ్లు ప్రతి సవాళ్లే గాని అక్కడ ఒరిగేదేమి లేదని సోషల్ మీడియా ముఖంగా పలు చర్చలు నడిచాయి ఎట్టకేలకు మాజీ ఎమ్మెల్యే బహిరంగ చర్చకు రాకుండా పోలీసులు అడ్డుకోవడం స్థానిక ఎమ్మెల్యే అతని నివాసం వద్ద చర్చకు రావాలంటూ తొడలు కొట్టడం మొత్తం మీద ఇరు పార్టీలు రసవత్తరంగానే రక్తి కట్టించారు. ఈ విషయం పై స్థానిక ఎమ్మెల్యే మాట్లాడుతూ బహిరంగ చర్చకు వస్తా అన్న వ్యక్తి రాకుండా ప్రగల్భాలు పలికాడని వచ్చి ఉంటే పిస్ పీస్ అయ్యేవాడు అంటూ అతను చేసిన అవినీతిపై కూడా చర్చి జరిపే వాళ్ళమని దాడికి వచ్చిన మేము సిద్ధంగానే ఉన్నామని మాజీ ఎమ్మెల్యే ఓట్ల కోసం వేసిన పాచికలు పారలేదన్నారు అనంతరం హాస్పటల్ నుండి అనపర్తి దేవి చౌక్ వరకు కార్యకర్తలతో రావడం జరిగింది పోలీసులు జోక్యంతో మళ్లీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి తిరిగి తన నివాసానికి చేరుకోగా అక్కడ విషయం సర్దుమనగగా మాజీ ఎమ్మెల్యే నివాసం వద్ద పోలీసులు అతి ఉత్సాహం ప్రదర్శించారని చర్చకు వస్తే సమాధానం చెప్పలేక చేతకానితనాన్ని కప్పిపుచ్చుకునేందుకు పోలీసులను పంపించాడని మేం వెనక్కి తగ్గకపోయే సరికి నన్ను నన్ను అరెస్ట్ చేయించాడని మూడున్నర గంటలు నన్ను త్రిప్పిన పోలీసులు చివరకు నన్ను ఇంటి దగ్గర దించడం జరిగిందని పోలీసులు ఈరోజు ఎమ్మెల్యే ప్రతిష్ట కాపాడటం కోసం నానా తంటాలు పడ్డారని ఈరోజుతో ఎమ్మెల్యే అవినీతి చేసాడని ప్రజలకు అర్థమైపోయిందని ఎక్కడో కూర్చుని తొడలు కొట్టడం కాదు తాను నిజాయితీపరుడైతే చర్చకు కూర్చోవాలని పట్టాలిస్తామని, భోజనాలు పెడతామని కార్యకర్తలను పోగుచేసుకోవాల్సిన దౌర్భాగ్యం ఎమ్మెల్యేకి పట్టిందని రాజమండ్రి నుండి బ్లేడ్ బ్యాచ్ ని, ప్రక్క నియోజకవర్గాల నుండి వేరే వ్యక్తులను తెచ్చుకున్నారని నిన్నటి వరకూ నేనొక్కడినే వెళదామని ఎవరినీ పిలవలేదని. మీ ప్రయత్నాలు తెలిసి మా వాళ్ళకు సమాచారం అందించడంతో వేల మంది ఇక్కడికి స్వచ్ఛందంగా వచ్చారని నా కారణంగా ఈ పది సంవత్సరాలకాలంలో ఎప్పుడు లేని విధంగా మీ ఇంట్లో మొట్టమొదటిసారిగా మీ కార్యకర్తలనీదరూ భోజనం చేశారని ఎమ్మెల్యే ప్రమేయంతోనే పోలీసులు ఏకపక్షంగా వవహరించారని కనీసం పోలీసుల సమక్షంలోనైనా ఇద్దరి మధ్య చర్చ పెట్టమని మా నాయకులు గోవిందు అడిగినా పోలీసులు వినకుండా నన్ను అరెస్ట్ చేసారని ఎమ్మెల్యే 500 కోట్ల రూపాయిలు అవినీతి చేసారనేది వాస్తవం అని ప్రజలకు అర్థమయిపోయిందని ఆయన అన్నారు అయితే సోషల్ మీడియాలో మాత్రం ఎవరు ఇమేజ్ వాళ్ళు కాపాడుకోవడం కోసం ఈ బహిరంగ చర్చ డ్రామా నడిపారని డీఎస్పీ స్థాయి అధికారులు ఈ హై డ్రామాలో పాల్గొన్నప్పుడు బహిరంగ వేదిక ఏర్పాటు చేసి చర్చి జరిపి ఉంటే నిజ నిజాలు ప్రజలకు కూడా అవగాహన వచ్చేదని చర్చించుకుంటున్నారు ఏది ఏమైనా వీళ్ళ హైడ్రామా వల్ల అనపర్తి లో రైల్వే స్టేషన్ కి వెళ్లే ప్రయాణికులకు స్థానికులకు ఇబ్బందులు కలగడం తప్ప ఒరిగిందేమీ లేదని యధారాజా తథా ప్రజా అన్నట్టుగా ఉందని నిజ నిజాలు ప్రజల గమనిస్తున్నారని వచ్చే ఎన్నికల్లో నాయకులకు అర్థమయ్యే రీతిలో ప్రజలు సరైన తీర్పునిస్తారని అనుకుంటున్నారు

## రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులను పరిశీలించిన ఎం.పి గీతా

సామర్లకోట శ్రీ ప్రస్థానం ప్రతినిధి:అమృతభారత్ పథకంలో భాగంగా



సామర్లకోట రైల్వే స్టేషన్ లో జరుగుతున్న అభివృద్ధి పనులను ఎంపీ వంగ గీత విశ్వనాథ్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూసామర్లకోట రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులకు పూర్తిస్థాయిలో సహకారం అందిస్తానని చెప్పారు. ఈ సందర్భంగా స్టేషన్ లో జరుగుతున్న అభివృద్ధి పనుల వివరాలను రైల్వే స్టేషన్ మేనేజర్ ఎం రమేష్ ను అడిగి తెలుసుకున్నారు.అలాగే స్టేషన్ అభివృద్ధికి తన వంతు కర్తవ్యంగా శాయశక్తులా కృషి చేస్తానని ఈ సందర్భంగా ఎంపీ గీత హామీ ఇచ్చారు.అనంతరం వందేభారత్ ఎక్స్ప్రెస్ లో ఆమె విజయవాడ వెళ్లారు.

## రబీలో వేసిన పంటల లిస్టుఏఓ శివ శంకర్



హాలహర్వి ప్రస్థానం న్యూస్ మార్చి 01:- హాలహర్వి మండల పరిధిలోని సిద్దాపురం గూళ్యం గ్రామంలో రైతు భరోసా కేంద్రలను శుక్రవారం మండల వ్యవసాయ శాఖ అధికారి శివశంకర్ సందర్శించడం జరిగింది. ఇందులో భాగంగా ఏఓ శివశంకర్ మాట్లాడుతూ రబీ సీజన్లో రైతులు వేసిన పంటలు జొన్న ,శనగ ఇతర పంటలు రైతు భరోసా కేంద్రంలో ఈ క్రాప్ బుకింగ్ చేసిన లిస్టులను సోషల్ ఆడిట్ కొరకు రైతుల కోసం నోటీస్ బోర్డ్ నందు అతికించడం జరిగింది. కావున రైతులందరూ లిస్టును చూసుకొని ఏవైనా అభ్యంతరాలు ఉంటే ఒకటో తేదీ నుండి మూడో తేదీ వరకు అభ్యంతరాలను స్వీకరిస్తారు.రైతులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని . రైతు భరోసా సిబ్బంది అభ్యంతరాలు ఉంటే స్వీకరించి సరి చేస్తారు అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు భరోసా కేంద్రాల విఎఎలు , రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## క్రిష్టిపాడు,లో త్రాగు నీటి కష్టాలు..

నీరు లేక అడుగంటిన కుందు నది

రోజు రోజుకు తీవ్రమవ్వుతున్న నీటి సమస్య..

స్పందించని అదికారులు





దొర్ని పాడు, మార్చి:01, శ్రీ ప్రస్థానం న్యూస్:- వే సవి కాలము సమీపిస్తున్న నేపథ్యంలో కుందు నదిలో నీరు అడుగంటింది. దీంతో పరిసర గ్రామాల్లో తీవ్రమైన నీటి ఎద్దడి నెలకొంది.. దొర్ని పాడు మండలం లోనీ క్రిష్టిపాడు గ్రామంలోని ప్రజలకు త్రాగు నీటి కష్టాలు మొదలయ్యాయి.. గత కొద్ది రోజులుగా నీరు లేక గ్రామస్థులు తల్లిడిల్లుతున్నారు.గ్రామంలో సర్పంచ్ బి.శివ రామి రెడ్డి, మానవతాదృ కృథంతో శుద్ధ జల వాటర్ ప్లాంట్ ద్వారా ఉచితంగా అందించే త్రాగు నీరు కొద్ది మేర ప్రజల దాహార్తి,ని తీర్చినప్పటికీని... పాడి పశువులకు వ్యక్తిగత అవసరాలకు అవి ఏ మాత్రం సరిపడటం లేదని గ్రామస్థులు అవేదన వ్యక్తం చేస్తున్నారు.. కిలోమీటర్ల దూరంలో ఉన్నా నిలిచిన నీటి కుంటల్లోకి వెళ్ళి నాన అవస్థలు పడి నీటిని తెచ్చుకొనే దుస్థితి నెలకొంది నీ స్థానికులు ఆరోపిస్తున్నారు.. ఆర్.డబ్ల్యూ. ఎస్. ఏ.ఈ. అదికారులు, స్థానిక ప్రజా ప్రతినిదిలు స్పందించి నీటి ఎద్దడిని నివారించేందుకు ప్రత్యాన్మంగా పోక్లైన్ తో గుంతల తవ్వి ఊట ద్వారా వచ్చే నీటిని ఓవర్ హెడ్ ట్యాంక్ కు ఎక్కించి నీరు సరఫరా అయ్యేలా చర్యలూ తీసుకోవాలని కోరారు..

## మార్చి 4వ తేదీన కర్నూలుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రాక

రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన

కర్నూలు, మార్చి 01: - గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి ఈనెల 4 వ తేదీన కర్నూలుకు రానున్న సందర్భంగా భద్రతా ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన పరిశీలించారు. శుక్రవారం జగన్నాథగట్టు పై జాతీయ న్యాయ విశ్వ విద్యాలయానికి మార్చి 4వ తేదిన ముఖ్యమంత్రి శంకుస్థాపన చేయనున్న నేపథ్యంలో జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య, మున్సిపల్ కమిషనర్ భార్గవ తేజలతో కలిసి హెలిప్యాడ్, వేదిక స్థలాలను జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ముందుగా హెలిప్యాడ్ లో జరుగుతున్న పనులను పరిశీలిస్తూ హెలిప్యాడ్ లో లెవెలింగ్ చేయించాలని అదే విధంగా హెలిప్యాడ్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అవసరమున్న ప్రదేశాలలో బ్యారికేడింగ్ పనులు చేయించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆర్ అండ్ బి ఎస్ఈ

EDITED,PRINTED,PUBLISHED AND OWNED BY PERUMALLA CHENNAKESHAVULU PRINTED AT UTTEJITHA PRINTERS, H.NO: 46/801, BUDHAWARAPETA, KURNOOL DIST. - 518001, ANDHRA PRADESH, INDIA. PUBLISHED AT H.NO: 43/217A, N R PETA, KURNOOL DIST., ANDHRA PRADESH, INDIA. EDITOR : PERUMALLA CHENNAKESHAVULU.RNI No : APTEL 2020/80757